# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 28-6-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 249 పేజీలు:6 వెల: రూ.1/-


## మాది కిసాన్ టీమ్.. జలనీతిని మార్చేస్తాం: సీఎం కేసీఆర్



హైదరాబాద్, జూన్ 27:మహారాష్ట్రలోని సర్కోలిలో జరిగిన సభలో ఇవాళ సీఎం కేసీఆర్(అఓ ఐఅఖీ) మాట్లాడారు. ఈ దేశానికి లక్ష్యం ఏమైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. లేకుంటే ఊరికే ఉన్నామా అని అడిగారు. ఇదే సరైన సమయం అని, లక్ష్యం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా స్వాతంత్ర్య పోరాటం చేపట్టాలని, కొత్త ఉదయం దిశగా.. క్రాంతి మార్గంలో దేశం నడవాలన్నారు. సౌత్ కొరియా, జపాన్, సింగపూర్ మలేషియా, లాంటి చిన్న దేశాలు ఎంతో ప్రగతి సాధించినట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. చైనా.. ఓ దశలో పేద దేశమని, కానీ ఇప్పుడు చైనా ఎలా ఉందా తెలుసా అని ప్రశ్నించారు. మనం ఎక్కడ ఉన్నామని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఆలోచించాల్సి అవసరం ఉందన్నారు. మహారాష్ట్రలో ఏ పార్టీకి అధికారం రాలేదో చెప్పండి.. కాంగ్రెస్, శివసేన, బీజేపీలకు ప్రజలు అధికారం ఇచ్చారని, చేయాలనుకుంటే ఎవరైనా చేస్తారని, కానీ ఆ పార్టీలు ఏమీ చేయలేకపోయినట్లు సీఎం కేసీఆర్ తెలిపారు.

### మేం ఎవరి టీమ్ కాదు.. కిసాన్ టీమ్ మాది..

రైతుల మంచి కోసం ఏదైనా చేయవచ్చు అన్నారు. తనకు మరాఠీ రాదు అని, కానీ అన్నీ అర్థం చేసుకోగలనన్నారు. మహారాష్ట్ర పెద్ద రాష్ట్రం.. ధనవంతమైన రాష్ట్రం అన్నారు. మహా నేతలు దివాళా తీస్తారని.. కిసాన్లకు దివాళీ వస్తుందన్నారు. భారత్ పరివర్తన్ మిసన్ నడుస్తోందన్నారు. పండరీ దర్శనం కోసం వస్తే.. దర్శనం చేసుకోండి.. కానీ రాజకీయం చేయకండి అన్నారని కొందరు నేతలు అన్నట్లు సీఎం తెలిపారు. పండరీ పుణ్య స్థలం అని.. అక్కడ ఏమీ చెప్పలేదు.. కానీ ఇక్కడ అనకుండా ఉండలేనన్నారు. మహా నేతలు ఎందుకు ఆక్రోశానికి లోనవుతున్నారని ఆయన ప్రశ్నించారు. మేం ఎవరి టీమ్ కాదు.. కిసాన్ టీమ్ మాది.. అల్పసంఖ్యాకుల టీమ్ అని సీఎం కేసీఆర్ అన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్.. భాల్కే అన్నారని గుర్తు చేశారు.

### నయా భారత్‌ను రూపొందిస్తాం

తెలంగాణ, మహారాష్ట్ర కోసం ఏర్పడిన పార్టీ తమది కాదన్నారు. దేశంలో ఉన్న సమస్యలన్నింటికీ.. పరివర్త భారత్ కావాలన్నారు. కోట్లాది ఎకరాల సాగు భూమికి నీరును అందిస్తామన్నారు. ఔరంగబాద్‌లో 8 రోజులకు ఒకసారి నీళ్లు వస్తాయన్నారు. సోలాపూర్‌లో 5 రోజులకు ఒకసారి వస్తాయన్నారు. అకోలాలో కూడా నీళ్లు రావడం లేదన్నారు. కేంద్ర జలవిధానాన్ని బంగాళాఖాతంలో వేయాలన్నారు. జలనీతిని మార్చేస్తామన్నారు. నయా భారత్‌ను రూపొందిస్తామన్నారు. దేశంలో నీళ్లు లేవంటే అది మరో మాట అవుతుందని, కానీ నేతల మాయమాటలు చెప్పి నీళ్లు ఇవ్వలేకపోయినట్లు ఆరోపించారు.

### మహారాష్ట్రలో బీఆర్ఎస్ సర్కార్ వస్తే తెలంగాణ తరహాలో సంక్షేమ పథకాలు

బొగ్గు విద్యుత్తు, సోలార్ పవర్, హైడ్రో పవర్, థర్మల్ పవర్ మాత్రం దేశంలో ఎటువంటి సమస్య లేదన్నారు. ఆ బొగ్గు రిజర్వులు బిలియన్ల టన్నుల్లో ఉన్నట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నప్పుడు.. విద్యుత్తు సమస్య ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. హైడ్రో, సోలార్, బొగ్గును సమతుల్యం చేస్తే, అప్పుడు దేశవ్యాప్తంగా విద్యుత్తు సమస్య ఉండదన్నారు. 125 ఏళ్లకు కావాల్సినంత బొగ్గు మన దగ్గర ఉందన్నారు. రైతుల కోసం 24 గంటల పాటు ఉచిత విద్యుత్తును తెలంగాణ ప్రభుత్వం అందిస్తోందని సీఎం కేసీఆర్ తెలిపారు. రైతులు ఒక్కటి కాకుంటే, మార్పు ఉండదన్నారు. రైతులు బ్రతికి ఉంటే ఎవరు జీవిస్తారు.. రైతులు మరణిస్తే ఎవరు బ్రతుకు తారని ఆయన అన్నారు. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం పెన్షన్ 4వేలు ఇస్తోందన్నారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్ సర్కార్ వస్తే.. అన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. వృద్ధులకు పెన్షన్ ఇస్తామన్నారు.

### భారత్‌లో కూడా అలాంటి మార్పు రావాలి

అమెరికాలో నల్లజాతి వారిని ఎంతో వేధించారని, కానీ బరాక్ ఒబామాను గెలిపించి అక్కడి ప్రజలు ఆ రుణం తీర్చుకున్నట్లు కేసీఆర్ తెలిపారు. భారత్‌లో కూడా ఇలాంటి మార్పు రావాలని, రైతు ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. తెలంగాణలో ధరణి పోర్టల్‌తో భూముల్ని డిజిటలైజ్ చేసినట్లు సీఎం తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న పథకాల అమలు .. మహారాష్ట్రలో ఎందుకు జరగవని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్‌లో చేరిన మరాఠీ నేత భగీరథ్ బాల్కేకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు కేసీఆర్ తెలిపారు. పశ్చిమ మహారాష్ట్ర దర్వాజ్ ఓపెన్ చేసిన బాల్కేకు అండగా ఉంటామన్నారు. పండరీపుర వికాసం మొత్తం బాల్కే చేతుల మీదుగా జరుగుతుందన్నారు.

### భారతదేశ పరివర్తనే అన్నింటికీ పరిష్కారం

రైతు ఇంట్లో పుట్టాను, నేను స్వయంగా రైతును, రైతు సంక్షేమం కోసం పనిచేస్తానని సీఎం కేసీఆర్ తెలిపారు. డిజిటల్ ఇండియా అని కేంద్రం చెబుతోందని, కానీ ఎందుకు భూముల్ని డిజిటైజ్ చేయడం లేదన్నారు. మేక్ ఇన్ ఇండియా అని ప్రధాని చెబుతారని, కానీ ప్రతి వీధిలో చైనా బజార్ ఎందుకు కనిపిస్తున్నట్లు ఆయన ప్రశ్నించారు. దీపావళి బాంబులు, రంగులన్నీ చైనా నుంచే ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. భారతదేశ పరివర్తనే అన్నింటికీ పరిష్కారం అన్నారు. ధరణి పోర్టల్లో ఒకసారి రైతు డేటా ఎక్కితే, దాన్ని ఎవరూ మార్చలేమన్నారు. ఒక్క రైతు బయోట్రిక్ ద్వారానే దాన్ని మార్చే వీలు ఉందన్నారు. తెలంగాణ రైతుల వద్ద పాస్‌పోర్టు లాంటి సుందరమైన పాస్ బుక్ ఉంటుందని అన్నారు. తాము ఎవరికీ టీం కాదు అని.. తమది రైతుల టీమ్, దళిత టీమ్ అన్నారు. రైతులు తోడుంటే ఎవరి అవసరం లేదన్నారు. అబ్ కీ బార్ .. కిసాన్ సర్కార్ అని సీఎం కేసీఆర్ నినాదాలు చేశారు. తమ విధానంలో న్యాయం, నీతి ఉందన్నారు. మరాఠీ నేత భగీరథ్ బాల్కే ఇవాళ సర్కోలీలో జరిగిన సభలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## పోలీస్ శిక్షణా ఏర్పాట్లపై సమీక్షించిన డీజీపీ అంజనీ కుమార్



హైదరాబాద్, జూన్ 27:: నూతనంగా నియామకం కానున్న 14 ,881 పోలీస్ కానిస్టేబుళ్లకు శిక్షణ నిచ్చేందుకు రాష్ట్రంలోని 28 పోలీస్ శిక్షణ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ద్వారా కొత్తగా పోలీస్ కానిస్టేబుళ్లు, సబ్ ఇన్స్పెక్టర్ల నియామక ప్రక్రియ తుది దశకు రావడంతో వీరికి శిక్షణ నిచ్చేందుకుగాను ఏర్పాట్లపై నేడు రాష్ట్రంలోని అన్ని పోలీస్ ట్రైనింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శిక్షణ విభాగం ఐ.జి. తరుణ్ జోషి కూడా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ, రానున్న సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నామని వెల్లడించారు.

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిచ్చిందని, దీనిలో భాగంగానే ఇప్పటివరకు 2018 లో 11,023 , 2020 లో 16,282 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, సబ్ ఇన్స్పెక్టర్ల నియామకాలను చేపట్టిందని అన్నారు. తిరిగి ప్రస్తుత 2023 -24 సంవత్సరంలో 14 ,881 పోలీసు అధికారుల నియామకాలకు ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు. తెలంగాణా పోలీస్ అకాడమీ లో 653, పీటీసీ అంబర్ పెట్.లో 650, వరంగల్ లో 1000, కరీం నగర్లో 442, మేడ్చల్ లో 250, సీటీసీ హైదరాబాద్, కరీం నగర్, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్ లలో 250 చొప్పున, టీ.ఎస్ స్పెషల్ పోలీస్ యూసుఫ్ గుడాలో 400, కొండాపూర్ లో450 మందికి, డిచ్ పల్లిలో 350 , మంచిర్యాల లో 325 మందితో పాటు ఇతర శిక్షణా సంస్థల్లో ట్రైనీలకు శిక్షణ ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేసినట్లు అంజనీ కుమార్ తెలిపారు.

శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ముందుగానే అన్ని పీటీసీ లలో మౌలిక సదుపాయాల కల్పన, శిక్షణకు కావాల్సిన మెటీరియల్స్, వసతి సౌకర్యం తదితర సౌకర్యాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. భవనాలకు మరమ్మతులు, వైట్ వాష్, టాయిలెట్ల సౌకర్యం, రీడింగ్ రూమ్ తదితర ఏర్పాట్లకై నిధులను అందచేస్తున్నామని అన్నారు. పోలీస్ ట్రైనింగ్ కళాశాలల్లో ఉన్న కాళీలను భర్తీ చేయడానికి వెంటనే చర్యలు చేపడుతున్నామని అన్నారు.

కొత్తగా ఉద్యోగాలలోకి వచ్చే వారికి మంచి గుణాత్మక శిక్షణనిస్తే, వారు రానున్న 30 నుండి 35 సంవత్సరాలు సమాజానికి మంచి సేవలందిస్తారని డీజీపీ పేర్కొన్నారు. పీటీసీ ప్రిన్సిపాళ్లు సంస్థలోని అధికారులు, సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. మంచి శిక్షణ అందించడం ద్వారా సమాజానికి ఉత్తమ సేవ అందించడమే అవుతుందని ఆయన అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో మహిళలకు పోలీస్ నియామకాలలో 33 శాతం రిజర్వేషన్లను కల్పించిందని గుర్తుచేశారు. మహిళా ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు ప్రత్యేక ఏర్పాట్లుచేయాలని తెలిపారు. హైదరాబాద్ లోని పోలీస్ అకాడమీ లో అత్యున్నత పోలీస్ శిక్షణ మెటీరియల్ అందుబాటులో ఉందని దీనిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని అంజనీ కుమార్ సూచించారు.

## పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ ఏర్పాట్లపై డీజీపీ సమీక్ష..!



హైదరాబాద్, జూన్ 27: త్వరలో కొత్తగా 14,881 మంది పోలీసు కానిస్టేబుల్స్ చేరనున్నారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్స్ నియామక ప్రక్రియ తుది దశకు చేరింది. వారికి రాష్ట్రంలోని 28 పోలీస్ శిక్షణా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆయా శిక్షణా కేంద్రాల్లో ఏర్పాట్లపై శిక్షణా విభాగం ఐజీ తరుణ్‌న జోషితో కలిసి డీజీపీ అంజనీకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

తెలంగాణ ఆవిర్భావం నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా 2018లో 11,028 మంది, 2020లో 16,282 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, సబ్ ఇన్‌స్పెక్టర్స్ నియామకాలు చేపట్టిందన్నారు. ప్రస్తుతం 2023-24 సంవత్సరంలో 14,881 మంది నియామకానికి ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. తెలంగాణ పోలీస్ అకాడమిలో 653 మంది, పీటీసీ అంబర్‌పేటలో 650, వరంగల్‌లో వెయ్యి మంది, కరీంనగర్‌లో 442 మంది, మేడ్చల్‌లో 250 మంది, సీటీసీ హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్‌లో 250 మంది చొప్పున, టీఎస్ స్పెషల్ పోలీస్ యూసుఫ్‌గూడలో 400, కొండాపూర్‌లో 450 మందికి, డిచ్‌పల్లిలో 350, మంచిర్యాలలో 325 మందితో పాటు ఇతర శిక్షణా సంస్థల్లో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ తెలిపారు.

శిక్షణ మొదలయ్యే కంటే ముందే అన్ని పీటీసీల్లో మౌలిక సదుపాయాల కల్పన, శిక్షణ అవసరమైన మెటీరియల్, వసతి సౌకర్యం తదితర ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. భవనాలకు మరమ్మతులు, టాయిలెట్ల సౌకర్యం, రీడింగ్ రూమ్ ఏర్పాట్లకు నిధులు అందజేస్తున్నట్లు తెలిపారు. ట్రైనింగ్ కళాశాల్లో ఉన్న ఖాళీలను భర్తీకి వెంటనే చర్యలు చేపడుతామని చెప్పారు. కొత్తగా ఉద్యోగాల్లోకి వచ్చే వారికి మంచి గుణాత్మక శిక్షణ ఇవ్వాలని, తద్వారా రాబోయే 30-35 సంవత్సరాలు సమాజానికి మంచి సేవలందిస్తారన్నారు.

పీటీసీల ప్రిన్సిపాల్స్, అధికారులు సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. మంచి శిక్షణతో సమాజానికి ఉత్తమ సేవలు అందించినట్లవుతుందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోని విధంగా తెలంగాణలో నియామకాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళా ట్రైనీలకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమిలో అత్యున్నత పోలీస్ శిక్షణ మెటీరియల్ అందుబాటులో ఉందని, దాన్ని సద్వినియోగించుకోవాలని డీజీపీ సూచించారు.

## తుల్జా భవానీ అమ్మవారిని దర్శించుకున్న సీఎం కేసీఆర్



హైదరాబాద్, జూన్ 27: మహారాష్ట్ర తుల్జాపూర్‌లో కొలువైన తుల్జా భవానీ అమ్మవారిని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో భవానీ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అంతకు ముందు సీఎం కేసీఆర్ సర్కోలిలో జరిగిన బీఆర్ఎస్ సభలో పాల్గొన్నారు. అక్కడి నుంచి తుల్జాపూర్ ఆలయానికి చేరుకున్నారు. ఉదయం పండరీపురంలోని రుక్మిణీ సమేత వితలేశ్వరస్వామి వారలను దర్శించుకొని, పట్టువస్త్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ ఉన్నారు.

## పెట్రోల్ బంకుల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం !

హైదరాబాద్, జూన్ 27: రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు ప్రకటించాయి. ఈ మేరకు పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంబంధించి గుర్తించిన స్థలాలను నోటిపై చేస్తూ ప్రకటన జారీ అయింది. ఈ ప్రకటనలోని స్థలాల్లో అర్హత, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించాయి.

రోజురోజుకి పెరుగుతున్న పెట్రోల్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సేవల్ని చేరువ చేసేందుకు గ్రామీణ ప్రాంతాలు, కొత్త రహదారుల్లోనూ మరిన్ని పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు హెచ్‌పీసీఎల్ డిప్యూటీ జీఎం(రిటైల్) జేఎం నాయక్ తెలిపారు. పూర్తి వివరాలు www.petrolpumpdealerchayan.in వెబ్‌సైట్‌లో పొందు పరిచామని తెలిపారు.

### నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ సదమల వర్తన పెద్దలు
కేదలగ-ననిసా పెడియువగా వాసతోడన్
మొదటి ప్రపంచ రణంబున
ముదిదినమును నేడు జగతి దుష్టత నిందెన్!!



-రాధశ్రీ

(28-6-1919 మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన రోజు...)

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## విఠలేశ్వరుడికి, రుక్మిణీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, జూన్ 27:మహారాష్ట్ర పర్యటనలో ఉన్న సీఎం కేసీఆర్ శ్రీవిఠల్ రుక్మిణీ ఆలయ సందర్శన సందర్భంగా శ్రీవిఠలేశ్వర స్వామికి, రుక్మిణీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆ తర్వాత అమ్మవారి పాదాలను పసుపు కుంకుమలతో అలంకరించి మొక్కుకున్నారు. ఆలయ అర్చకులు సీఎం కేసీఆర్ మెడలో తులసి మాల వేసి వేదమంత్రాలతో ఆశీర్వాదం అందజేశారు.

అంతకుముందు కేసీఆర్ ఆలయానికి చేరుకోగానే ప్రధాన ద్వారం దగ్గర ఆయనకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత కాషాయ వస్త్రం కప్పి సత్కరించారు. అనంతరం శ్రీవిఠలేశ్వర స్వామి, రుక్మిణీ అమ్మవార్లతో కూడిన ప్రతిమను, అదేవిధంగా రుక్మిణీ అమ్మవారి చిత్రపటాన్ని సీఎం కేసీఆర్‌కు బహూకరించారు. ఆ తర్వాత సీఎం అక్కడి నుంచి సర్కోలీ గ్రామానికి బయలుదేరారు

## ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం..

అమరావతి, జూన్ 27:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థిని నాలుగవ అంతస్తు పైనుంచి దూకి కొద్దిసేపటి క్రితం ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నించింది. దీంతో గాయాల పాలైన విద్యార్థినిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలింపు తరలించగా మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి వైద్యులు రెఫర్ చేశారు.

## ఏకకాలంలో అయిదు వందే భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడి..



భోపాల్: ప్రధాని నరేంద్ర మోడీ నేడు అయిదు వందేభారత్ రైళ్ల ను ప్రారంభించారు. భోపాల్‌లోని రాణి కమలాపతి రైల్వే స్టేషన్ నుంచి ఆయన రెండు రైళ్లకు పచ్చ జెండా ఊపారు. భోపాల్ నుంచి ఇండోర్, భోపాల్ నుంచి జబల్‌పూర్ వెళ్లే రెండు వందేభారత్ రైళ్లకు ప్రధాని మోదీ స్టేషన్‌లో పచ్చ జెండా ఊపారు. మడ్‌గావ్ నుంచి ముంబై, ధార్వాడ నుంచి బెంగుళూరు, హతియా నుంచి పాట్నా వెళ్లే ఇక మిగితా మూడు వందేభారత్ రైళ్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ రైళ్ల ద్వారా మధ్యప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, గోవా, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ప్రధాని తన ట్వీట్‌లో తెలిపారు.

ఈ కొత్త రైళ్లకు 8 బోగీలు ఉంటాయి. ఇవి 5 కొత్త రూట్లలో అంటే.. ముంబై-గోవా, ఇండోర్-భోపాల్, పాట్నా-రాంచీ, జబల్పూర్-రాణీ కమలాపతి, బెంగుళూరు-హుబ్బళి-ధార్వాడ్ మధ్య రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లతో ఇప్పటివరకూ లాంచ్ చేసిన వందేభారత్ రైళ్ల సంఖ్య 23కి చేరాయి..

## లోయలో పడ్డ వాహనం.. ఐదుగురు దుర్మరణం..!

న్యూఢిల్లీ, జూన్ 27:జమ్మూకశ్మీర్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇదే ఘటనలో ఏడుగురు తీవ్రం గాయపడ్డారు. దోడా జిల్లాలోని భదర్వా ? పఠాన్‌కోట్ రహదారిపై గుల్దండ సమీపంలో అదుపు తప్పి ఈ ఘటన చోటు చేసుకున్నది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలానికి చేరుకునే సమయానికే ఐదుగురు మృతి చెందారని పోలీసులు తెలిపారు. గాయపడ్డ ఏడుగురు చికిత్స పొందుతున్నారని దోడా ఎస్ఎస్పీ అబ్దుల్ ఖయూమ్ పేర్కొన్నారు. ప్యాసింజర్ వాహనం కథువా జిల్లాలోని బనీ ప్రాంతం నుంచి భదర్వాకు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన



ఖమ్మం, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా క్విజ్ నిర్వహించారని ఎస్బిఐ ప్రాంతీయ మేనేజర్ శ్రవణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో 199 స్కూల్స్ నుండి విద్యార్థులను గుర్తించి, 14 కేంద్రాలలో క్విజ్ నిర్వహించామని ఆయన తెలిపారు. క్విజ్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ఆయన ప్రదానం చేశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు, జూలై 4 వ తేదీ జిల్లా స్థాయిలో పోటీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండల కేంద్రంలో నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్బిఐ ప్రాంతీయ మేనేజర్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఎస్బిఐ మేనేజర్లు చిట్టిబాబు, క్రాంతి, ఆయా పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం.. ఈదురుగాలులు..!

హైదరాబాద్, జూన్ 27: హైదరాబాద్‌లో పలుచోట్ల ఈదురుగాలులతో వర్షం కురుస్తున్నది. సంతోష్‌నగర్, చంపాపేట్, సైదాబాద్, సరూర్‌నగర్, శామీర్‌పేట, నిజాంపేట, బాచుపల్లి, కూకట్‌పల్లి ప్రాంతాల్లో వర్షం పడుతున్నది. హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్‌తో పాటు మేడ్చల్ జిల్లా దుండిగల్, గండిమైసమ్మ, బౌరంపేటతో పాటు పలు చోట్ల వర్షం కురుస్తున్నది. వర్షంతో రోడ్లపై వర్షం నీరు నిలిచింది. వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.

ఇదిలా ఉండగా.. ఆదిలాబాద్, నిర్మల్‌తో పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది. అలాగే కుమ్రంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నిజామాబాద్, మంచిర్యాల జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. మరో వైపు బుధవారం ఉదయం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## శాంతియుత వాతావరణంలో పండుగలు చేసుకోవాలి.. ఖని 1టౌన్ సీఐ ప్రసాద్ రావు




గోదావరిఖని, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): శాంతియుత వాతావరణం లో పండగలు నిర్వహించుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ రెండో సీఐ ప్రసాద్ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ నెలలో బక్రీద్, తొలి ఏకాదశి పండుగలు ఉన్న నేపథ్యంలో ప్రశాంతమైన, శాంతియుతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐలు స్వామి, కమలాకర్, విహెచ్పి, బజరంగ్దళ్, హిందూ వాహిని, ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు..

# నివాసయోగ్యత సూచికలో భారత మహానగరాలు?.!

**(ఇటీవల ఈఐయు సంస్థ విడుదల చేసిన "క్వాలిటీ ఆఫ్ లైఫ్/లివబులిటీ ఇండెక్స్ - 2023" నివేదిక ఆధారంగా)**

ప్రపంచవ్యాప్తంగా 173 దేశాల్లో నెలకొన్న ప్రజారోగ్య వసతులు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక/వినోదాత్మక సంపదలు, విద్య, స్థిరత్వ ప్రజాపాలన, మౌళిక వనరుల కల్పన వంటి అంశాల్లో 173 దేశాలు, 173 ప్రపంచ నగరాల నివాసయోగ్యత, దేశాల జీవన ప్రమాణాలను అధ్యయనం చేసిన 'ఎకానమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్, ఈఐయూ' సంస్థ 'గ్లోబల్ లివబిలిటీ ఇండెక్స్ లేదా ప్రపంచ నివాసయోగ్యత సూచిక-2023' అనబడే నివేదికను ఇటీవల విడుదల చేసింది. కరోనా నిబంధనలు తొలగి, కల్లోల వాతావరణం సమసిపోవడంతో ప్రజా జీవితాలు పూర్వపు స్థితికి రావడం, విద్యాలయాలు వడివడిగా తెరుచుకోవడంతో ప్రజల జీవన ప్రమాణాలు, నివాసయోగ్యతలు కొంత మేరకు మెరుగుపడినట్లు నివేదిక స్పష్టం చేసింది.

అత్యంత నివాసయోగ్య ప్రపంచ నగరాలు:

అత్యంత నివాసయోగ్యమైన 173 విశ్వ నగరాల జాబితాలో వియన్నా (ఆస్ట్రియా) నగరం 'సిటీ ఆఫ్ డ్రీమ్స్'గా పిలువబడుతూ ప్రథమ స్థానం దక్కించుకోగా తరువాత 2, 3, 4వ స్థానాలను కోపెన్‌హాగన్ (డెన్మార్క్), మెల్బర్న్(ఆస్ట్రేలియా), సిడ్నీ(ఆస్ట్రేలియా) నగరాలు దక్కించుకున్నాయి. తొలి 10 నివాసయోగ్య నగరాల జాబితాలో కెనడాకు చెందిన 3 నగరాలు (7వ స్థానంలో కాల్గరీ, 5వ స్థానంలో వాంకోవర్, 9వ స్థానంలో టొరంటో), స్విస్‌కు చెందిన 2 నగరాలు (6వ స్థానంలో జూరిచ్, 7వ స్థానంలో జెనీవా), ఒసాకా ( జపాన్)తో పాటు ఆక్లాండ్(న్యూజిలాండ్) నగరాలు 10వ స్థానంలో నిలిచాయి. నివాసయోగ్య జాబితాలో చివరన డమాస్కస్(సిరియా), ట్రిపోలీ(లిబియా), అల్జియర్స్(అల్జీరియా) నగరాలు 173, 172, 171 వరుస స్థానాల్లో నిలిచాయి. ఈ నగరాల్లో ప్రజా సంక్షోభాలు, తీవ్రవాదం, అశాంతియుత వాతావరణాల కారణంగా జీవన ప్రమాణాలు, నివాసయోగ్యతలో చిట్ట చివరగా నిలిచాయని స్పష్టం అవుతున్నది. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌కు 165వ స్థానం, కరాచీ(పాకిస్థాన్)కు 169వ స్థానం, ఢాకా(బంగ్లాదేశ్)కు 166వ స్థానం దక్కాయి.

నివాసయోగ్య సూచిక-2023లో భారత నగరాలు:

ప్రపంచవ్యాప్త 173 దేశాల నివాసయోగ్యత సూచిక జాబితాలో ఇండియా 54వ స్థానం దక్కించుకోవడం కొంత ఊరటనిస్తున్నప్పటికీ, మన దేశంలోని ఐదు మహానగరాలైన న్యూడిల్లీ(141 ర్యాంకు), ముంబాయి(141 ర్యాంకు), అహ్మదాబాదు(147 ర్యాంకు), చెన్నై(144 ర్యాంకు), బెంగుళూరు(148 ర్యాంకు) జాబితాలో కొంత వరకు చివరి ర్యాంకులను పొందడం అసంతృప్తికి కారణం అవుతున్నది. మన మహానగరాల్లో నెలకొని ఉన్న గాలి కాలుష్యం, వాహన రద్దీ, రోడ్డు వసతులు, ప్రజారవాణ లాంటి అంశాలు మన స్థానాలను చివరికి చేర్చుతున్నాయని అర్థం అవుతున్నది.

జీవన ప్రమాణాల సూచిక-2023లో ప్రపంచ దేశాలు:

అత్యంత ఉత్తమ జీవన ప్రమాణాలు కలిగిన 84 దేశాల జాబితాలో నెథర్‌లాండ్స్, డెన్మార్క్, స్విస్, లాక్జెన్బర్గ్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, ఆస్ట్రియా, ఓమెన్, ఆస్ట్రేలియా, నార్వే దేశాలు తొలి 10 స్థానాలను దక్కించుకున్నాయి. ఇదే జాబితాలో జపాన్(13వ స్థానం), యూఎస్(17), కెనడా(25), సింగపూర్(28), ఫ్రాన్స్(30) స్థానాల్లో నిలిచి ఇతర దేశాలకు ఆదర్శంగా వెలుగుతున్నాయి. ఇండియాకు 54వ స్థానం దక్కగా, చివరన 84వ స్థానంలో నైజీరియా, 83వ స్థానంలో బంగ్లాదేశ్, 81వ స్థానంలో శ్రీలంక, 67వ స్థానంలో పాకిస్థాన్, 66వ స్థానంలో రష్యా, 65వ స్థానంలో చైనా, 59వ స్థానంలో ఉక్రెయిన్ దేశాలు చోటు పొందాయి.

2023లో వివిధ ప్రపంచ స్థాయి సూచికల్లో భారతం:

ప్రపంచ ఇన్నొవేషన్ ఇండెక్స్-2023లో 42వ స్థానం, క్లైమేట్ ఛేంజ్ ఫెర్ఫార్మెన్స్ ఇండెక్స్‌లో 8వ స్థానం, యూఏఈ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో 144వ స్థానం, హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో 84వ స్థానం, వరల్డ్ హాపీనెస్ రిపోర్ట్‌లో 126వ స్థానం, ఎలక్టోరల్ డెమక్రసీ ఇండెక్స్‌లో 108వ స్థానం, గ్లోబల్ టెర్రరిజమ్ ఇండెక్స్‌లో 13వ స్థానం, గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్‌లో 4వ స్థానం, జీవన వ్యయ సూచికలో 138వ స్థానం, ప్రపంచ క్రైమ్ సూచికలో 77వ స్థానం, హెల్త్ కేర్ సూచికలో 45వ స్థానం, కాలుష్య సూచికలో 31వ స్థానం, స్థిరాస్తి సూచికలో 80వ స్థానం, ట్రాఫిక్ ఇండెక్స్‌లో 8వ స్థానం పొందాయని మనకు తెలుస్తున్నది.

ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారతంలో పేదరికం, నిరక్షరాస్యత, అసమానతలు, అవినీతి, కాలుష్యం, లింగ అసమానతలు, తీవ్రవాదం/ఉగ్రవాదం, కులమత విభేదాలు, ప్రాంతీయ భావనలు, నిరుద్యోగం, డ్రగ్స్/ఆల్కహాల్ దురలవాట్లు లాంటివి అనేకం ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వ ఆలోచనలకు గొడుగులు పట్టి ప్రపంచ దేశాల ముందు సగర్వంగానే నిలుస్తున్నట్లు విదితం అవుతున్నది.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# భట్టి పీపుల్స్ మార్చ్‌కు గద్దర్ మద్దతు - ప్రతి నేత ఇంటింటికి వెళ్లాలని పిలుపు



సూర్యాపేట, జూన్ 27: (నేటినిజం ప్రతినిధి): సీఎల్పీ నేత, జన నాయకుడు భట్టి విక్రమార్క 104 రోజులుగా చేస్తున్న పాదయాత్రకు ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరోసారి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. తాజాగా సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం తిమ్మాపురం గ్రామంలో పాదయాత్ర చేస్తున్న భట్టి విక్రమార్కతో కలిసి ఆయన కూడా ముందుకు నడిచారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామంలో ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. ఆదిలబాద్ జిల్లా ఇచ్చోడ వద్ద భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర చారిత్రాత్మకమైందని అన్నారు. వ్యక్తిగా, గద్దర్ ప్రజాపార్టీని రిజిస్టర్ చేసిన తరువాత ఒక పార్టీగా మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఒక బలీయమైన రాజకీయ శక్తిగా మారాలని ఈ సందర్భంగా ఆయన పిలుపిచ్చారు. ఈ పాదయాత్రను మహత్తమైన ఓట్ల శక్తిగా మారుతుందని గద్దర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పదేళ్లనుంచి సాగుతున్న నియంతల పాలనకు గుణపాఠాలు ప్రజలంతా చెప్పాలని అన్నారు. అంతేకాక రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ నాయకుడు భట్టి విక్రమార్కలా పల్లెల్లోకి వెళ్లాలన్నారు. అంతేకాక ఇంటింటికి వెళ్లి.. ప్రతి ఇంటిని ఒక బూత్ గా మార్చాలని అన్నారు. ప్రతి ఇంటిని ఒక ఓట్ల శక్తిగా మార్చి.. నియంతల పాలనకు ముగింపు పలకాలన్నారు. దేశంలో ఇప్పుడు 18 నుంచి 35 ఏళ్ల మధ్యనున్నవారు 60 కోట్ల మంది ఉన్నారు.. వీరంతా గత పదేళ్లుగా సాగుతున్న పాలనపై ఒక మంచి నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ పార్టీ ఓట్లేయాలని ఆయన పిలుపిచ్చారు. 75 ఏళ్లున్న నేను కూడా భట్టి విక్రమార్క పాదయాత్రలె నడుస్తున్నాను. యువత కూడా ఇలా స్వచ్ఛందంగ ఆ ముందుకు వచ్చి పాదయాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపిచ్చారు.

# ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2022 రిజర్వ్ జాబితా

న్యూఢిల్లీ, జూన్ 27:23.12 .2022 నాటి పత్రిక ప్రకటన ద్వారా విడుదలైన ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2022 ఫలితాల్లో, మెరిట్ ప్రకారం ఉద్యోగ నియామకం ఇవ్వడానికి 213 మంది అభ్యర్థులను సిఫార్సు చేస్తూ జాబితా విడుదలైంది.

ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2022 నిబంధనల్లోని 13(తిల) నిబంధన, 13(ల) నిబంధన ప్రకారం, మెరిట్ క్రమంలో ఏకీకృత రిజర్వ్ జాబితాను కూడా కమిషన్ నిర్వహించింది.

ఇప్పుడు, టెలికమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని టెలికమ్యూనికేషన్ విభాగం చేసిన అభ్యర్థన ప్రకారం, మిగిలిన ఖాళీలను భర్తీ చేయడానికి ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2022 ఆధారంగా 33 మంది అభ్యర్థులను (26 ఓపెన్ విభాగం, 07 ఓబీసీలు) కమిషన్ సిఫార్సు చేసింది. అభ్యర్థుల జాబితా ఇక్కడ జత చేయడమైనది. టెలికమ్యూనికేషన్ విభాగం ఈ అభ్యర్థులను నేరుగా సంప్రదిస్తుంది.

# పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జూన్ 27:పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ అహుజా, వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ప్రమోద్ కుమార్ మెహెర్దా , న్యూఢిల్లీలోని మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో ఈ రోజు పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కుదిరిన అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

కేంద్ర ప్రభుత్వం తరఫున మహలనోబిస్ జాతీయ పంట సూచన కేంద్రం డైరెక్టర్ శ్రీ సి.ఎస్. మూర్తి, పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున చీఫ్ ఆఫ్ స్టాఫ్ శ్రీ అభిషేక్ కృష్ణన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం హైపర్‌స్పెక్ట్రల్ డేటాసెట్‌ని ఉపయోగించి భారతీయ వ్యవసాయ రంగం కోసం ప్రో బోనో ప్రాతిపదికన పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వివిధ భౌగోళిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తుంది. పంట పెరుగుదల, పెరుగుదల దశ, పెరుగుదల లోపాలు, పంట ఆరోగ్యం, భూసారం అంశాలపై పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉపగ్రహాలు సేకరించే సమాచారం ఆధారంగా పరిష్కార మార్గాలు కనుగొనడానికి ఉపకరించే అంశంపై వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పని చేస్తుంది. పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించే హైపర్‌స్పెక్ట్రల్ డేటాతో ఫంవినియోగానికి సిద్ధంగా ఉండే విధానాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. తగిన పద్ధతులను అభివృద్ధి చేయడం, అమలు చేయడం కోసం పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బృందంతో వ్యవసాయ మంత్రిత్వ శాఖ తరఫున మహలనోబిస్ జాతీయ పంట సూచన కేంద్రం పనిచేస్తుంది.

హైపర్‌స్పెక్ట్రల్ రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీలో తక్కువగా ఉండే వేవ్ లెంగ్త్ బ్యాండ్ ఉపయోగించి ఉపగ్రహాలు సమాచారాన్ని సేకరిస్తాయి. ఈ సమాచారం ఆధారంగా పంటలు, భూసారాన్ని ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి, అంచనా వేయడానికి నిర్దిష్ట ప్రత్యేక సూచికలను అందిస్తాయి. వ్యవసాయాన్ని పర్యవేక్షించడానికి ఇది ప్రత్యేకమైన సామర్థ్యంతో అభివృద్ధి చెందుతున్ననూతన సాంకేతికత. క్లోరోఫిల్ సాంద్రత,భూ ఉపరితల తేమ స్థితి మార్పులు గుర్తించడం ద్వారా పంట ఆరోగ్య స్థితిని గుర్తించి ప్రమాద నిర్వహణ పరిష్కారాలను అమలు చేయడానికి అవకాశం కలుగుతుంది.

హైపర్‌స్పెక్ట్రల్ టెక్నాలజీ విధానంలో సేంద్రీయ కార్బన్ అంచనాలతో సహా నేల పోషక మ్యాపింగ్ అమలు చేసే విధానాల్లో ముఖ్యమైన అంశంగా ఉంటుంది. సెన్సార్ల ద్వారా భూసార పరిస్థితిని తక్కువ ఖర్చుతో, ప్రత్యక్షంగా విశ్లేషించి సమర్థ సమాచారాన్ని పొందడానికి వీలవుతుంది. పంట పరిస్థితిని ముందస్తుగా గుర్తించడం, తెగులు/వ్యాధులు లేదా హైపర్ స్పెక్ట్రల్‌ని ఉపయోగించి పనిచేసే విధానం వల్ల ఖచ్చితమైన రోగనిర్ధారణ చర్యలు అమలు చేయడానికి వీలవుతుంది. అనేక లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ ప్రస్తుత సలహా వ్యవస్థను బలోపేతం చేయడానికి డేటా అనేక అవకాశాలను అందిస్తుంది.

అడ్వాన్స్‌డ్ శాటిలైట్ ఇమేజింగ్ టెక్నాలజీని ఉపయోగించి వినూత్న భౌగోళిక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి యువ స్టార్టప్ కంపెనీతో పని చేయడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. దీనివల్ల సర్వే చేయడం, కొలతలు వేయడం లాంటి పనుల కోసం సిబ్బందిపై ఎక్కువగా ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. సిబ్బంది సర్వే చేయడం, కొలతలు వేయడం సమయం తీసుకుంటుంది. కొన్ని సందర్భాల్లో లోపాలు కూడా ఉంటాయి.

# పర్యావరణానికి దోహదపడే తక్కువ బొగ్గు వినియోగం మరియు వృత్తఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించే సుస్థిర వస్త్రాలకు భారతదేశం అగ్రగామి: కేంద్ర జౌళి మంత్రి శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, జూన్ 27:కేంద్ర టెక్స్‌టైల్స్, వాణిజ్యం మరియు పరిశ్రమలు మరియు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తక్కువ బొగ్గు వినియోగానికి మరియు వృత్త ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తూ పర్యావరణహిత సుస్థిరమైన వస్త్రాలకు భారతదేశం అగ్రగామిగా ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఈరోజు జరిగిన 69వ భారత అంతర్జాతీయ వస్త్ర ప్రదర్శన (ఐఐజిఎఫ్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ భారత వస్త్ర పరిశ్రమ తన వినూత్నమైన మరియు ఆకర్షణీయమైన ఉత్పత్తులతో ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చుకుందని మంత్రి అన్నారు.

భారతదేశ వస్త్ర రంగాన్ని గణనీయమైన రీతిలో ప్రోత్సహించే లక్ష్యంతో ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్ మరియు అపెరల్ (ఖఓ ఓమిఖీం) పార్క్‌ను దేశంలోని 7 రాష్ట్రాలలో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. సముచితమైన పరీక్షా సౌకర్యాలతో నాణ్యమైన ఉత్పత్తుల తయారీ మరియు ఉత్పత్తి యొక్క క్లస్టర్ ఆధారిత విధానం కారణంగా పీ ఎం మిత్రా పార్కులు రవాణా ఖర్చులను తగ్గిస్తాయని శ్రీ గోయల్ చెప్పారు. ఈ పార్కులలోని యూనిట్లకు పీ ఎం మిత్రా పార్కుల స్థాన అనుకూలతల ప్రయోజనాలు దేశీయ డిమాండ్‌తో పాటు ఎగుమతులను బాగా తీర్చడానికి సహాయపడతాయని కూడా ఆయన అన్నారు.

మన దేశప్రజలు అత్యుత్తమ నాణ్యత గల వస్త్రాలకు అర్హులని, దీనిని వస్త్ర పరిశ్రమ భాగస్వాములందరూ నిర్ధారించాలని శ్రీ గోయల్ ఉద్ఘాటించారు. పరిశ్రమ నాణ్యతపై దృష్టి పెట్టాలని మరియు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తమ ఉత్పత్తులను పరీక్షించాలని ఆయన ప్రోత్సహించారు. మెరుగైన నాణ్యమైన ఉత్పత్తుల ఉత్పత్తిని సులభతరం చేసేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తూ అభివృద్ధి చేయాలని మంత్రి యువతను చైతన్యపరిచారు. వస్త్ర రంగంలో నాణ్యత మరియు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంపై ఐఐజిఎఫ్ తప్పనిసరిగా దృష్టి సారించాలని ఆయన అన్నారు.

వివిధ దేశాలతో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాలు (సిఇపిఎ) మరియు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఎ)ల అవకాశాలను భారతదేశం చురుకుగా పరిశీలిస్తోందని శ్రీ పీయూష్ గోయల్ తెలిపారు. ఈ ఒప్పందాలు మార్కెట్ పరిమాణాన్ని పెంపొందించడం మరియు అభివృద్ధి చెందుతున్న భారత టెక్స్‌టైల్ రంగంలో ఎగుమతిదారులకు అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆయన చెప్పారు. ఈ ఒప్పందాలను కుదుర్చుకోవడం ద్వారా భారతదేశం కొత్త మార్కెట్లలోకి ప్రవేశించడం, ఎగుమతులను పెంచడం మరియు వస్త్ర పరిశ్రమలో వృద్ధికి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి చెప్పారు.

ఇండియా ఇంటర్నేషనల్ గార్మెంట్ ఫెయిర్‌ను నిర్వహించడం కోసం మరియు భారతీయ వస్త్ర పరిశ్రమకు ప్రపంచ వాణిజ్యంలో మెరుగైన అవకాశం కల్పించడం కోసం అపెరల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఇఖఆ) యొక్క సహకారాన్ని శ్రీ పీయూష్ గోయల్ ప్రశంసించారు. కోట్లాది మందికి జీవనోపాధి అవకాశాలను అందించడంలో, కొత్త స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో మరియు టెక్స్‌టైల్ రంగంలో సూక్ష్మ మరియు చిన్న యూనిట్లకు మద్దతు ఇవ్వడంలో టెక్స్‌టైల్ రంగానికి సేవ చేయడంలో ఏ ఈ పీ సీ పోషించిన ముఖ్యమైన పాత్రను మంత్రి గుర్తించారు. ట్రేడ్ ఫెయిర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు పరిశ్రమలు, పరిశ్రమ వ్యవస్థాపకులు మరియు ఇతర వాటాదారులకు వ్యాపార అవకాశాలను మెరుగుపరచడానికి జాతీయ రాజధాని ప్రాంతంలో ప్రపంచంలోనే అతిపెద్ద గార్మెంట్ ఫెయిర్‌ను నిర్వహించాలని శ్రీ గోయల్ పిలుపునిచ్చారు. గౌతమ్ బుద్ధ నగర్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ మహేశ్ శర్మ, ఏ ఈ పీ సీ చైర్మన్, శ్రీ నరేంద్ర గోయెంకా, సీనియర్ అధికారులు మరియు భారతదేశం మరియు విదేశాల నుండి వచ్చిన ఇతర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# డబుల్ రోడ్డుకు రూ.36కోట్ల మంజూరు.. ఎమ్మెల్యేకు కృతజ్ఞత ర్యాలీ..



కరీంనగర్, జూన్ 27:మండల కేంద్రం ఓదెలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు.

పెద్దపల్లి నుండి వయా పెద్దబొంకూర్, కొత్తపల్లి, కొలనూర్ మీదుగా ఓదెల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 36 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు గాను మంగళవారం ఓదెల జగదాంబ సెంటర్ నుండి తారకరామ కాలనీ గేట్-వరకు డీజే బ్యాండ్‌తో ర్యాలీని చేపట్టారు. ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీ-సీ బోడగుంట చిన్న స్వామిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తారకరామ కాలనీ వద్ద కొలనూర్ వెళ్లే రోడ్డు మార్గంలో సీఎం కేసీఆర్, పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత దశాబ్దాల కాలంగా మండల కేంద్రం ఏర్పాటు-నుండి కొలనూర్ పెద్దపల్లికి వెళ్లే దారి రోడ్డుమార్గం లేకపోవడంతో నాటి ప్రజా ప్రతినిధులు కానీ, పాలకులు కానీ పట్టించుకోలేదన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించిన దాసరి మనోహర్ రెడ్డికి ఓదెల నుండి కొలనూర్ ద్వారా పెద్దపల్లికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత నాయకులు గత కొన్నేళ్లుగా మొర పెట్టుకుంటున్న తరుణంలో ఎమ్మెల్యే దాసరి ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్ర ప్రభుత్వం నుండి 36 కోట్ల రూపాయల పెద్ద రోడ్డు ప్రాజెక్టును మంజూరు చేయడం ఓదెల ప్రజల అదృష్టమన్నారు.

ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో ఎంపీపీ రేణుకాదేవి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు రమేష్, రామస్వామి పందేన నర్సింగము, కనిగిరి సతీష్, తీర్థాల కుమార్, బోడగుంట నరేష్, రాచర్ల కుమార్, మొగిలి, బుద్దే పోశెట్టి, వంగ రాయమల్లు, బోడిగుంట మహేందర్, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఎండి సర్వర్, రాచర్ల రాజేశం, గ్రామ ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 7వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలానికి బిడ్ల స్వీకారం ఆరంభం

న్యూఢిల్లీ, జూన్ 27:ఏడవ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలం కింద బొగ్గు విక్రయం కోసం 103 బొగ్గు / లిగ్నైట్ గనుల వేలం ప్రక్రియను బొగ్గు మంత్రిత్వ శాఖ నామినేటెడ్ అథారిటీ 29 మార్చి 2023న ప్రారంభించింది. అన్ని బొగ్గు గనుల కోసం ఆన్‌లైన్ సాంకేతిక బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ 27 జూన్ 2023న 12.00 గంటలకు, ఆఫ్‌లైన్ సమర్పణ 27 జూన్ 2023న 16.00 గంటలు.

వేలం ప్రక్రియలో భాగంగా, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బిడ్ల తో కూడిన సాంకేతిక బిడ్ల పత్రాలను 28 జూన్ 2023న ఉదయం 10.00 గంటల నుంచి బిడ్డర్ల సమక్షంలో న్యూఢిల్లీలో తెరుస్తారు.

# పునర్విభజన పేరుతో కేంద్రం కుట్రలు

## - బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్, జూన్ 27 (ఎక్స్‌ప్రెస్ న్యూస్);"పార్లమెంట్ అసెంబ్లీ స్థానాల పునర్విభజన పైన కేంద్ర ప్రభుత్వం కుట్ర " అనే అంశంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ ఆర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కేంద్ర । ప్రభుత్వం బీసీలకు ఉపయోగ పడే కులగణన చేయకుండా పునర్విభజన పేరుతో విభ జించు, పాలించు అనే విధంగా కుట్రలు అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పునర్విభజన పేరుతో మోదీ ప్రభుత్వం కపట నాటకాలాడుతున్నదని ఆరోపించారు.కేంద్రం పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిం చాలని డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాంగపర మైన హక్కులను కల్పించకుండా మోదీ ప్రభుత్వం అణిచివేస్తున్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో తెలంగాణ అధ్యక్షులుఎర్ర సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ , కార్యదర్శి సుధాకర్, విద్యార్థి నాయకులు రామకృష్ణ , జల్లేపల్లి కిరణ్ యువజన నాయకులు నివాస్, పృథ్వి , కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కుమార్తెపై కేసు నమోదు.. తండ్రి పనేనంటున్న భవానీ



జనగామ, జూన్ 27: బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కుమార్తె తుల్జా భవానీరెడ్డిపై చేర్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. తండ్రీకూతుకు మధ్య గత కొంతకాలంగా చేర్యాలలో భూమికి సంబంధించిన వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో 1270 గజాల స్థలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ను నిన్న ఆమె కూల్చివేశారు. తన పేరు మీద ఉన్న భూమి చుట్టూ ఉన్న ప్రహరీని కూల్చివేశారు. చేర్యాల మున్సిపాలిటీకి తన భూమిని అప్పగించనున్నట్టు ప్రకటించారు.అయితే ఆ భూమి పక్కన ఉన్న తన భూమి ఫెన్సింగ్ ను కూడా ఆమె కూల్చేశారంటూ పక్క స్థల యజమాని రాజు భాయ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకోవైపు, తన తండ్రే రాజు భాయ్ తో తనపై కేసు పెట్టించారని భవాని ఆరోపిస్తున్నారు. తండ్రి , కుమార్తెల వివాదం ఇప్పుడు రాజకీయంగా పెనుదుమారం రేపు తున్నది..

# భారతదేశంలోని వాణిజ్య బొగ్గు గనులకు నిధులు

న్యూఢిల్లీ, జూన్ 27:భారత దేశ ఇంధన అవసరాలను తీర్చడంతో పాటు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను కొనసాగించడంలో భారత్‌కు సహాయం చేయాలన్న నిబద్ధతలో భాగంగా బొగ్గు మంత్రిత్వ శాఖ "భారతదేశంలో వాణిజ్య బొగ్గు గనుల నిధులను" ప్రోత్సహించడానికి న్యూఢిల్లీలో వాటాదారుల సంప్రదింపులను నిర్వహించింది. బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మరియు నామినేటెడ్ అథారిటీ శ్రీ ఎం. నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బొగ్గు గనుల కేటాయింపుదారులు మరియు బ్యాంకులు/ఆర్థిక సంస్థల (ఎఫ్ఐలు) నుండి సీనియర్ అధికారులు హాజరయ్యారు.

శ్రీ ఎం.నాగరాజు సమావేశాన్ని ప్రారంభించి భారతదేశంలోని బొగ్గు రంగానికి సంబంధించిన ప్రపంచ పరిశ్రమ దృశ్యం మరియు దృక్పథంపై వ్యాఖ్యానిస్తూ బొగ్గు గనులకు ఆర్థిక సహాయం చేయవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఇప్పటి వరకు వేలం వేసిన 87 గనుల్లో కొన్ని మాత్రమే ఫైనాన్సింగ్ మద్దతు పొందడంలో విజయవంతమయ్యాయని, బొగ్గు రంగంలో ఫైనాన్సింగ్‌ను వేగవంతం చేయాలని బ్యాంకులు/ఎఫ్ఐలను కోరారు.

వాణిజ్య బొగ్గు గనుల వేలం ప్రక్రియపై బొగ్గు మంత్రిత్వ శాఖ డైరెక్టర్ శ్రీ అజితేష్ కుమార్ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఎస్‌బియు) సిజిఎం శ్రీ అశోక్ శర్మ వాణిజ్య బొగ్గు నిధుల విధానంపై ప్రజెంటేషన్ అందించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డిఎఫ్ఎస్) డైరెక్టర్ డాక్టర్.సంజయ్ కుమార్ కూడా సమావేశంలో ప్రసంగించారు మరియు బొగ్గు గనుల నిధులను సులభతరం చేయడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ డిఎఫ్ఎస్ మద్దతును ప్రదర్శించారు.

వాణిజ్య బొగ్గు మైనింగ్‌కు ఫైనాన్సింగ్‌కు సంబంధించిన ప్రధాన సమస్యలు మరియు వాటాదారుల నుండి అభిప్రాయాన్ని/సూచనలను అభ్యర్థించడంపై సమావేశం దృష్టి సారించింది. బొగ్గు గనుల తవ్వకానికి మూలధనం ఎక్కువగా ఉన్నందున, బొగ్గు గనుల కేటాయింపుదారులు ఆర్థిక సహాయం (బిజి జారీలో అధిక నగదు మార్జిన్, కఠినమైన పంపిణీకి ముందు పరిస్థితులు, బ్యాంకింగ్ సోదరభావంలో బొగ్గు రంగంపై ప్రతికూల దృక్పథం మొదలైనవి) పొందడంలో ఎదురయ్యే అడ్డంకులను ఎత్తిచూపారు మరియు సడలింపులను అభ్యర్థించారు. ఈ క్రమంలో బ్యాంకులు తమ సుముఖతను వ్యక్తం చేశాయి మరియు వివరణాత్మక వ్యాపార ప్రణాళిక సమక్షంలో ఇతర విషయాలతోపాటు ప్రాజెక్ట్ సాధ్యత, ఈక్విటీ ఇన్ఫ్యూషన్ విజిబిలిటీ మొదలైన వాటి ప్రదర్శనకు లోబడి బొగ్గు గనులకు ఆర్థిక సహాయం చేయడానికి హామీ ఇచ్చాయి.

ఫీడ్‌బ్యాక్ ఆధారంగా నామినేటెడ్ అథారిటీ భారతదేశంలో బొగ్గు ఫైనాన్సింగ్‌ను సులభతరం చేయడానికి కొన్ని ఎనేబుల్లను సూచించింది. వాటిలో బ్యాంకులు/ఎఫ్ఐలు బొగ్గు గనుల ఫైనాన్సింగ్ కోసం నోడల్ అధికారిని నియమించవచ్చు మరియు వివరణాత్మక విధానాలను ఏర్పాటు చేయవచ్చు. ప్రారంభ దశల్లో భాగస్వామ్యాన్ని అన్వేషించడానికి బ్యాంకులు/ఎఫ్ఐలు (వెస్టింగ్ ఆర్డర్ /ఈసీ/ఎఫ్‌సి మరియు ఇతర ఆమోదాలు) మరియు బొగ్గు గనుల కేటాయింపుదారులు ఫైనాన్సింగ్ అవసరాల కోసం బ్యాంకులను సంప్రదించే ముందు ప్రాజెక్ట్ సాధ్యతను ప్రదర్శించే వివరణాత్మక వ్యాపార ప్రణాళికలను రూపొందించడం వంటివి అందులో ఉన్నాయి.

# ఉద్యోగులకు అధిక వేతనాలపై పెన్షన్ పొందడానికి పదిహేను రోజులలోపు అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 27:అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్/ జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం దరఖాస్తులను సమర్పించడానికి ఈ పీ ఎఫ్ ఓ ద్వారా ఆన్‌లైన్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 04.11.2022 నాటి గౌరవ సుప్రీం కోర్ట్ ఆర్డర్‌కు అనుగుణంగా అర్హత కలిగిన పెన్షనర్లు / సభ్యుల కోసం ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఈ సదుపాయం 26.02.2023న ప్రారంభించబడింది మరియు 03.05.2023 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

అయితే, ఉద్యోగుల ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకుని, దరఖాస్తులను దాఖలు చేయడానికి అర్హులైన పింఛనుదారులు / సభ్యులకు పూర్తి నాలుగు నెలల సమయాన్ని అందించడానికి కాల పరిమితిని 26.06.2 023 వరకు పొడిగించారు.

26. 06.2023 వరకు ఆప్షన్ /జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం 16.06 లక్షల దరఖాస్తులు అందాయి.

అర్హులైన పింఛనుదారులు/ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి 15 రోజుల చివరి అవకాశం ఇవ్వబడుతోంది. దీని ప్రకారం, ఉద్యోగులు ఆప్షన్ / జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ 11.07.2023 వరకు పొడిగించబడింది.

కే వై సీ అప్‌డేషన్‌లో ఏదైనా సమస్య ఉంటే, ఎంపిక / జాయింట్ ఆప్షన్ యొక్క ధ్రువీకరణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడంలో ఇబ్బందిని ఎదుర్కొన్న అర్హతగల ఎవరైనా పెన్షనర్ / సభ్యుడు, వెంటనే పరిష్కారం కోసం ఈ పీ ఎఫ్ ఐ జీ ఎం ఎస్ లో ఫిర్యాదు చేయవచ్చు. 'అధిక వేతనాలపై అధిక పెన్షనరీ ప్రయోజనాలు' అనే ఫిర్యాదు వర్గాన్ని ఎంచుకోవడం ద్వారా ఫిర్యాదును సమర్పించవచ్చు. తదుపరి చర్య కోసం అటువంటి ఫిర్యాదు యొక్క సరైన రికార్డును ఇది నిర్ధారిస్తుంది.

ఎంప్లాయర్స్ & ఎంప్లాయర్స్ అసోసియేషన్‌ల నుండి అనేక ప్రాతినిధ్యాలు అందాయి, ఇందులో దరఖాస్తుదారు పెన్షనర్లు / సభ్యుల వేతన వివరాలను అప్‌లోడ్ చేయడానికి సమయాన్ని పొడిగించాలని అభ్యర్థనలు చేయబడ్డాయి.

అభ్యర్థన సానుభూతితో పరిగణించబడింది తదనుగుణంగా 0.09.2023లోపు వేతన వివరాలను ఆన్‌లైన్‌లో సమర్పించడానికి యజమానులకు మరో మూడు నెలల గడువు ఇవ్వబడింది.

# ఈటలకు ఢిల్లీ నుంచి ఫోన్ ?

## -అభిమానులు, అనుచరుల్లో నరాలు తెగే ఉత్కంఠ..!

హైదరాబాద్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్) తెలంగాణ రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రములో ఏ నోట విన్న ఈటల.. ఈటల.. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడీ పేరు మార్మోగుతోంది.. గత కొన్నిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా బీజేపీలో నెలకొన్న పరిస్థితులతో ఈటల రాజేందర్ ఏం చేయబోతున్నారు..? కీలక నిర్ణయమే తీసుకుంటారా..? గత కొన్నిరోజులుగా ఆయన అసంతృప్తితో రగిలిపోతుండటానికి కారణాలేంటి..? బీజేపీలో కంటిన్యూ అవుతారా.. లేకుంటే కాంగ్రెస్ గూటికి చేరుతారా..? లేకుంటే ఈటల సతీమణి జమున ఒక్కరే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారా..? ఇన్నిరోజులుగా ఊరించిన కీలక పదవి కథేంటి..? పొమ్మనలేక పొగపెడుతున్నారన్న వార్తల్లో నిజమెంత..? బీజేపీలో కంటిన్యూ అవుతూనే తనకున్న చేరికల కమిటీ పదవికి రాజీనామా చేస్తారా..? ఇలాంటి మరెన్నో ప్రశ్నలకు ఈటల దంపతుల నుంచి సమాధానాలు వస్తాయని అభిమానులు అనుకున్నారు కానీ.. సడన్‌గా ఈటల తన తన ప్రెస్‌మీట్‌ను రద్దు చేసుకున్నారు. దీంతో ఈటల రాజేందర్ పొలిటికల్ డైలమా కంటిన్యూ అవుతూనే ఉంది.. అయితే జమున మాత్రమే మీడియా ముందుకొస్తున్నారు. దీంతో ఆమె ఏం మాట్లాడుతారు..? కీలక ప్రకటన ఏమైనా ఉంటుందా..? అని కార్యకర్తలు వేయికళ్లతో వేచి చూస్తున్నారు.

కొద్దిరోజుల క్రితం దిక్కుతోచని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. కర్నాటక ఎన్నికల్లో విజయం తర్వాత ఒక్కసారి పరిస్థితులు మారిపోయాయి. మరోవైపు.. దూకుడు మీదున్న బీజేపీ డీలా పడిపోయింది. నేతలు ఎప్పుడెలా అడుగులేస్తారో తెలియని పరిస్థితి. పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి సర్వం సిద్ధం చేసుకున్నాక రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడెక్కాయి. సరిగ్గా ఈ సమయంలోనే ఈటల దంపతులిద్దరూ మీడియా ముందుకు రావాలనుకున్నారు. దీంతో తాజా రాజకీయ పరిణామాలు, బీజేపీలో నెలకొన్న పరిస్థితులు, అసలు బీజేపీలో కొనసాగే పరిస్థితి ఉందా లేదా..? అసలు అందరూ అనుకున్నట్లుగా ఆ కీలక పదవి సంగతేంటి..? ఇలా అన్ని విషయాలపై ఈటల మాట్లాడుతారని అందరూ భావించారు కానీ.. ఎందుకో రాజేందర్ సడన్‌గా ప్రెస్‌మీట్ రద్దు చేసుకున్నారు. వాస్తవానికి.. ఈటల కాంగ్రెస్‌లో చేరాలని చాలా రోజులుగా అనుచరులు, అభిమానులు ఒత్తిడి తెస్తున్నారు.. రోజురోజుకూ ఒత్తిడి పెరుగుతోంది. పైగా ఇప్పుడు బీజేపీలో కూడా పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో ఈ ప్రెస్‌మీట్ వేదికగా కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని వార్తలు కూడా గుప్పుమన్నాయి. ఈ ప్రెస్‌మీట్‌తో ఆ ప్రశ్నలన్నింటికీ సమాధానం వస్తుందని అభిమానులు, అనుచరులు భావించారుగానీ సీన్ రివర్స్ అయ్యింది. ఈ గ్యాప్‌లో ఢిల్లీ నుంచి ఒకరిద్దరు అగ్రనేతలనుంచి ఫోన్ కాల్ రావడంతో ఈటల ప్రెస్‌మీట్ రద్దు చేసుకున్నారని తెలియవచ్చింది. అయితే ఆ ఫోన్‌కాల్‌లో ఏం మాట్లాడుకున్నారు..? ఏమైనా హామీ ఇచ్చారా.. పార్టీ మార్పు విషయంపై ఆరాతీశారా..? అనేది తెలియట్లేదు. అయితే రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఢిల్లీ పర్యటనతో ఈటల ప్రెస్‌మీట్ రద్దు చేసుకున్నారని.. ఢిల్లీ వేదికగా ఏం జరుగుతుందనేదానిపై తెలుసుకుని ఆ తర్వాత మీడియా ముందుకు రావాలని ఆయన భావిస్తున్నారని తెలుస్తోంది.

# జాతీయ భద్రత మా అత్యంత ప్రాధాన్యత: జమ్ములో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, జూన్ 27:జాతీయ భద్రత అనేది మా ప్రభుత్వం యొక్క అత్యంత ప్రాధాన్యత మరియు దేశ సార్వభౌమత్వం, ఐక్యత & సమగ్రతను కాపాడేందుకు కట్టుబడి ఉంది. జూన్ 26, 2023న జమ్మూలో జరిగిన 'నేషనల్ సెక్యూరిటీ కాన్క్లేవ్'లో ప్రసంగిస్తూ రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈ విషయాన్ని తెలిపారు. గత తొమ్మిదేళ్లలో భారతదేశం తన భద్రతా దృష్టాంతంలో ఒక నమూనా మార్పును చూసిందని ఆయన నొక్కి చెప్పారు. 2013-14లో భారతదేశ ప్రతిష్ట బలహీనమైన దేశంగా ఉందని మన ప్రత్యర్థులు సమస్యలను సృష్టించడానికి అనుమతించారని, కానీ నేడు దేశం ప్రతి ముప్పును అధిగమించగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఆయన ఎత్తి చూపారు.

జాతీయ భద్రతపై బ్లూప్రింట్ గురించి రక్షణమంత్రి వివరిస్తూ..ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం నాలుగు నిర్దేశక సూత్రాలపై పని చేస్తోందని పేర్కొన్నారు- అవి: దేశ భద్రత & సార్వభౌమత్వానికి ఎదురయ్యే ముప్పులను ఎదుర్కోవడం; జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రతి చర్య తీసుకోవడం; ప్రగతిని సులభతరం చేయడం, ప్రజల జీవితాలను మెరుగుపరచడం & వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి మరియు ఉగ్రవాదం వంటి ప్రపంచ సవాళ్లను ఐక్యంగా ఎదుర్కోవడానికి స్నేహపూర్వక దేశాలతో వాతావరణాన్ని నిర్మించడానికి దేశంలో సురక్షితమైన పరిస్థితులను సృష్టించడం అని తెలిపారు.

మిలటరీకి అత్యాధునిక ఆయుధాలు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చడంలో ఎటువంటి అవకాశాన్ని వదలడం లేదని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. సరిహద్దులు మరియు సముద్రాలను రక్షించడంలో సాయుధ దళాలకు పూర్తి సామర్థ్యం ఉందని దేశానికి హామీ ఇచ్చారు. "మా సాయుధ దళాలను ఆధునిక మిలిటరీల ముందు వరుసలో తీసుకురావడమే మా లక్ష్యం" అని ఆయన చెప్పారు.

"సీమాంతర ఉగ్రవాదం ద్వారా దేశంలో శాంతి, సామరస్యాలను అస్థిరపరిచేందుకు పాకిస్థాన్ చాలా కాలంగా ప్రయత్నిస్తోంది. అయితే మేము అధికారంలోకి వచ్చాక ఉగ్రవాదంపై సమర్థవంతమైన చర్యను ప్రారంభించాము. 'ఉగ్రవాదంపై సున్నా సహనం' అనే అర్థాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం. ఉరీ మరియు పుల్వామా సంఘటనల తరువాత ఉగ్రవాదులను అంతమొందించడానికి సాహసోపేతమైన మరియు మొదటిరకం చర్యలు భారతదేశం యొక్క 'ఉగ్రవాదంపై సున్నా సహనం' విధానానికి మరియు సాయుధ దళాల అనమానమైన పరాక్రమానికి నిదర్శనం. నేడు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చాలా దేశాలు ఏకమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు మిస్టర్ జో బిడెన్‌తో ప్రధాని సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటన ఉగ్రవాదం విషయంలో భారతదేశం ప్రపంచ ఆలోచనలను ఎలా మార్చేసిందో తెలియజేస్తోంది" అని రక్షణమంత్రి అన్నారు.

గత కొన్నేళ్లుగా కఠినమైన మరియు స్థిరమైన చర్యలు తీసుకుంటున్నందున జమ్మూ & కాశ్మీర్‌లో తీవ్రవాద నెట్‌వర్క్ గణనీయంగా బలహీనపడిందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "టెర్రర్ ఫండింగ్ అరికట్టబడింది. ఉగ్రవాదులకు ఆయుధాలు, మాదక ద్రవ్యాల సరఫరా నిలిచిపోయింది. టెర్రరిస్టుల నిర్మూలనతో పాటు అండర్ గ్రౌండ్ వర్కర్ల నెట్‌వర్క్‌ను నిర్వీర్యం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

జమ్మూ & కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుపై రక్షణ మంత్రి మాట్లాడుతూ ఈ నిర్ణయం కేంద్ర పాలిత ప్రాంత ప్రజలను దేశ ప్రధాన స్రవంతితో అనుసంధానం చేసిందని మరియు శాంతి & పురోగతి యొక్క కొత్త శకాన్ని ప్రారంభించడంలో సహాయపడిందని తెలిపారు.

పీఓకేపై శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ ఆ ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించినందున పాకిస్థాన్‌కు అక్కడ లోకస్ స్టాండి లేదు. భారత పార్లమెంటు కనీసం మూడు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిందని అది పీఓకే భారతదేశంలో భాగమని పేర్కొందని వెల్లడించారు.

చైనాతో సరిహద్దు పరిస్థితిని అవగాహనా వ్యత్యాసానికి సంబంధించిన అంశంగా రక్షణమంత్రి పేర్కొన్నారు. అయితే ఒప్పందాలు & ప్రోటోకాల్‌లు ఉన్నాయని దాని ఆధారంగా ఇరు దేశాల సైన్యాలు పెట్రోలింగ్ నిర్వహిస్తాయని చెప్పారు. 2020లో తూర్పు లడఖ్‌లో జరిగిన ప్రతిష్టంభనను ప్రస్తావిస్తూ చైనా సైన్యం తాను అంగీకరించిన ప్రోటోకాల్‌లను విస్మరించింది మరియు ఎల్ఏసీపై యథాతథ స్థితిని ఏకపక్షంగా మార్చడానికి ప్రయత్నించింది. యథాతథ స్థితిని మార్చడానికి పిఎల్ఏ చేసిన ప్రయత్నాలను నిరోధించిన భారత సైన్యం యొక్క శౌర్యం మరియు అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు.

సరిహద్దు సమస్యను చర్చల ద్వారా మరియు శాంతియుత పద్ధతిలో పరిష్కరించుకోవాలనే ప్రభుత్వ వైఖరిని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. వివాదాన్ని పరిష్కరించేందుకు సైనిక, దౌత్య స్థాయిల్లో చర్చలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. భారతదేశ సరిహద్దు, గౌరవం మరియు ఆత్మగౌరవం విషయంలో ప్రభుత్వం ఎప్పటికీ రాజీపడదని ఆయన దేశానికి హామీ ఇచ్చారు. "మా సరిహద్దుల పవిత్రతను ఉల్లంఘించనివ్వము" అన్నారాయన.

సరిహద్దు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు రక్షణలో 'ఆత్మనిర్భర్త'ను సాధించడం వంటి జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి స్పృశించారు. స్వయం ప్రతిపత్తిని సాధించడానికి తీసుకున్న అనేక చర్యలను ఆయన వివరించారు. అవి సానుకూల స్వదేశీ జాబితాల నోటిఫికేషన్ మరియు 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయ పరిశ్రమ కోసం రక్షణ మూలధన సేకరణ బడ్జెట్‌లో 75% కేటాయించడం వంటివి ఉన్నాయి. ''దిగుమతి చేసుకున్న ఆయుధాలపై ఆధారపడాలని భారత్ కోరుకోవడం లేదు. రక్షణ తయారీలో మనం స్వావలంబన సాధించినప్పుడే మన జాతీయ భద్రత బలపడుతుంది. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' అనేది మా లక్ష్యం. మా ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. నేడు, మనం ట్యాంకులు, విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు మరియు వివిధ రకాల ఆయుధాలను తయారు చేస్తున్నాము. 2014కి ముందు రూ.900 కోట్లుగా ఉన్న రక్షణ రంగ ఎగుమతులు రూ.16,000 కోట్లకు చేరుకున్నాయి. ఎగుమతులు త్వరలో రూ.20,000 కోట్ల మార్కును చేరుకుంటాయని ఆయన చెప్పారు.

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ నియామకం మరియు మిలిటరీ వ్యవహారాల శాఖ ఏర్పాటుతో సహా ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలను కూడా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. ప్రభుత్వం ముందుకు సాగుతూనే ఉందని, థియేటర్ కమాండ్‌ల ఏర్పాటుకు కృషి జరుగుతోందని, ఇది మరో విప్లవాత్మక సంస్కరణ అని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చైతన్యవంతమైన నాయకత్వంలో ప్రపంచ వేదికపై భారతదేశం రూపాంతరం చెందిన ఇమేజ్‌పై కూడా రక్షణ మంత్రి మాట్లాడారు. ప్రపంచ వేదికలపై ప్రధానికి ఉన్న విశ్వసనీయత కారణంగానే నేడు ప్రపంచం అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను ఆసక్తిగా వింటుందని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రపంచీకరణ ప్రపంచంలో భారతదేశ భద్రతా ప్రయోజనాలను పరిరక్షించడానికి యూఎస్ & రష్యా వంటి ప్రధాన ప్రపంచ శక్తులతో సమన్వయం యొక్క ప్రాముఖ్యతను శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కిచెప్పారు. భారత్, అమెరికాలను సహజ మిత్రదేశాలుగా చూస్తున్నామని వారి వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత సుస్థిరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్, స్పేస్ మరియు మ్యూచువల్ లాజిస్టిక్స్ సపోర్ట్ రంగాలలో మిలిటరీ-టు మిలిటరీ సహకారం విస్తరణ, సమాచార భాగస్వామ్యం మరియు సహకారంతో భారత్-అమెరికా రక్షణ సహకారం వేగంగా వృద్ధి చెందిందని రక్షణ మంత్రి తెలిపారు. ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని కొత్త శకానికి నాంది పలికిన ప్రధానమంత్రి ఇటీవల అమెరికా పర్యటనను ఒక మైలురాయిగా అభివర్ణించారు.

గ్లోబల్ సవాళ్లను ఎదుర్కోవడానికి సమీకృత మరియు ఐక్య ప్రతిస్పందన కోసం శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. "భారతదేశం ఒక ప్రధాన ప్రాంతీయ శక్తి. అందువల్ల, మన భద్రతాపరమైన ఆందోళనలను పొరుగున ఉన్న ఇతర దేశాలతో సమలేఖనం చేసుకోవడం చాలా ముఖ్యం '' అని ఆయన అన్నారు.

భారతదేశంలో ఎఫ్-414 ఫైటర్ జెట్ ఇంజన్‌లను సహఉత్పత్తి చేసేందుకు జనరల్ ఎలక్ట్రిక్ (జీఈ) ఏరోస్పేస్-హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఒప్పందం గురించి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. "ఈ ఒప్పందంతో జెట్ ఇంజన్‌లను తయారు చేస్తున్న నాల్గవ దేశంగా అవతరిస్తాం. తేజస్ విమానాలకు ఈ మేడ్ ఇన్ ఇండియా ఇంజన్‌లను అమర్చనున్నారు." అని పేర్కొన్నారు.

యూఎస్ నుండి ఎంక్యూ-9బి డ్రోన్‌ల కొనుగోలు ధర మరియు ఇతర నిబంధనలపై ఊహాజనిత నివేదికలను తిరస్కరించిన రక్షా మంత్రి ఇతర దేశాలకు అందించే ఉత్తమ ధర జనరల్ అటామిక్స్ (జీఏ)తో రక్షణ మంత్రిత్వ శాఖ డ్రోన్‌ల కొనుగోలు వ్యయాన్ని పోల్చి చూస్తుందని పేర్కొంది. ప్రస్తుతమున్న ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని అనుసరించి మాత్రమే కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీకి పలువురి రాజీనామాలు




ఖమ్మం, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి పలువురు రాజీనామాలు చేసి పొంగులేటి శీనన్న, కోరం కనకయ్య బాటలో నడుస్తామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వందలాది కుటుంబాలు రాజీనామాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రుక్కి తండా గ్రామపంచాయతీ పరిధిలోగల బండిపాడు గ్రామం నుండి దాదాపు 20కుటుంబాలు బిఆర్ఎస్ కు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...మిగులు బడ్జెట్16వేల కోట్ల రూపాయలు ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఐదు లక్షల అప్పుల రాష్ట్రంగా చేసి ప్రతి వ్యక్తిపై లక్ష రూపాయలు భారంవేసిన కెసిఆర్ ను ఏది ఏమైనా గద్దె దించాలని సంకల్పంతో తెలంగాణలోని ప్రతి విద్యార్థి ఉద్యోగి మేధావి, రైతులు కార్మికులు కర్షకులు సిద్ధమయ్యారని, ఖమ్మంజిల్లాలో పొంగులేటి శ్రీనన్నను తడిగుడ్డతో గొంతుకోసి నమ్మకద్రోహం చేసినందుకు ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని మల్లిబాబు యాదవ్ తెలిపారు. శ్రీనన్న బిఆర్ఎస్ కు ఏదైతే సవాల్ విసిరారో దానికి భయపడిన అధికార పార్టీ నాయకులు శీనన్న వెంట తిరుగుతున్న నాయకుల్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని వారి ఆటలు కేవలం ఇంకా మూడు నెలలు మాత్రమే సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బానోతు నరసింహనాయక్, శీలం పుల్లయ్య, బండి ఉపేందర్, బండి ఎల్లయ్య, లక్ష్మి నర్సు, పాటిబండ్ల ప్రసాద్, బి.నాగేంద్రబాబు,, మాజీ ఉపసర్పంచ్ జాటోత్ రామా, గుగులోతు లాల్ సింగ్, బాసు, సక్రు రామారావు, బానోతు సక్రు, సతీష్, గుగులోతు లచ్చిరాం, మాజీ వార్డ్ మెంబర్ పద్మ, పంతులు, కే.నరసింహారావు, బోళ్ల కృష్ణ, టీ. వెంకన్న తదితరులు ఉన్నారు.

# "అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ , అక్రమ రవాణా దినోత్సవం" సందర్భంగా కేంద్ర హోం,సహకార మంత్రి శ్రీ అమిత్ షా సందేశం

న్యూఢిల్లీ, జూన్ 27:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్న కఠిన వైఖరి సత్ఫలితాలను ఇస్తోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అన్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించి "హోల్ ఆఫ్ గవర్నమెంట్ అప్రోచ్" విధానంతో కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తూ ఫలితాలు సాధిస్తున్నామని ఆయన వివరించారు.

జూన్ 26 వ తేదీని "మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం"గా పాటిస్తున్న సందర్భంగా విడుదల చేసిన సందేశంలో కేంద్ర హోంమంత్రి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అన్ని సంస్థలు, ప్రజలకు అభినందనలు తెలిపారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) అఖిల భారత స్థాయిలో 'నాషా ముక్త్ పఖ్వాడా' ను నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

భారతదేశంలో మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అనుమతించం అని స్పష్టం చేసిన కేంద్ర హోం మంత్రి భారతదేశం మీదుగా ఇతర దేశాలకు మాదకద్రవ్యాల రవాణాను అనుమతించే ప్రసక్తి లేదన్నారు. మాదక ద్రవ్యాలను నిరోధించడానికి అమలు జరుగుతున్న కార్యక్రమంలో అన్ని జాతీయ సంస్థలు , ముఖ్యంగా ''నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో'' నిరంతరం కృషి చేస్తున్నాయి అని కేంద్ర హోం శాఖ తెలిపారు. కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేయడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2019లో నార్కో కోఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించింది. ప్రతి రాష్ట్రంలో పోలీసు విభాగంలో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు అయ్యింది. యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ మొదటి జాతీయ సమావేశం 2023 ఏప్రిల్ లో ఢిల్లీలో జరిగింది.

మాదకద్రవ్యాల దుర్వినియోగం, దుష్ప్రభావాలపై జాతీయ స్థాయి లో వివిధ సంస్థల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ అమిత్ షా తెలిపారు. మాదక ద్రవ్యాల అణచివేతకు అమలు చేసిన కఠిన చర్యల వల్ల 2014-22 మధ్య కాలంలో 22,000 కోట్ల రూపాయల విలువ చేసే మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయని ఆయన తెలిపారు. 2006-13 లో పట్టుబడిన మాదక ద్రవ్యాల విలువ కేవలం రూ.768 కోట్ల రూపాయలుగా మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యల వల్ల పట్టుబడిన మాదక ద్రవ్యాల విలువ దాదాపు 30 రెట్లు పెరిగిందన్నారు. గతంతో పోలిస్తే మాదక ద్రవ్యాల వ్యాపారులపై 181% ఎక్కువ కేసులు నమోదయ్యాయి. మాదక ద్రవ్యాల రహిత భారతదేశం పట్ల మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలు తిరిగి వినియోగంలోకి రాకుండా చేయడానికి 2022 జూన్ లోపట్టుబడ్డ మాదక ద్రవ్యాలను నాశనం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీ అమిత్ షా తెలిపారు. కార్యక్రమం కింద ఇప్పటివరకు దేశవ్యాప్తంగా స్వాధీనం చేసుకున్న సుమారు 6 లక్షల కిలోల మాదకద్రవ్యాలు నాశనం అయ్యాయి. . మాదక ద్రవ్యాల సాగు ని నాశనం చేయడానికి , ప్రజల్లో అవగాహన కల్పించడానికి అన్ని సంస్థలు, రాష్ట్రాల సమన్వయంతో కార్యక్రమాలు అమలు చేస్తున్న హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ "మాదకద్రవ్యాల రహిత భారతదేశం" కోసం అన్ని విధాలా కృషి చేస్తోందని మంత్రి అన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా కార్యక్రమం విజయవంతం కాదు అని స్పష్టం చేసిన శ్రీ షా దేశ ప్రజలందరూ తమను, తమ కుటుంబాన్ని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. యువతను, సమాజాన్ని నాశనం మాదక ద్రవ్యాలు నాశనం చేస్తున్నాయని శ్రీ అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ద్వారా సంపాదిస్తున్న అక్రమ ఆదాయం దేశ భద్రతకు వ్యతిరేకంగా వినియోగం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అమలు జరుగుతున్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని తమ చుట్టూ జరుగుతున్న మాదకద్రవ్యాల వ్యాపారం గురించి భద్రతా సంస్థలకు తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సమిష్టి కృషితో మాదక ద్రవ్యాల సమస్య పరిష్కారం అవుతుంది అని శ్రీ అమిత్ షా అన్నారు. సమిష్టి కృషితో రూపుమాపగలమని, 'మాదక ద్రవ్య రహిత భారత్'లక్ష్యం సాధ్యం అవుతుందని శ్రీ అమిత్ షా అన్నారు. 'మాదక ద్రవ్య రహిత భారత్ నిర్మాణానికి మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషికి సహకరిస్తున్న ఎన్‌సిబి, ఇతర సంస్థలకు మంత్రి అభినందనలు తెలిపారు. విజయం సాధించే వరకు కృషి జరగాలని ఆయన కోరారు.

# విజయసాయిని వైఎస్ జగన్ ఎందుకు పక్కనపెట్టారు?

అమరావతి జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వైసీపీలో నంబర్-02గా ఉన్న సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని సీఎం వైఎస్ జగన్ రెడ్డి పక్కనెట్టారు..! ఇప్పుడీ వార్త ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. అత్యంత నమ్మకస్తుడైన సాయిరెడ్డిని జగన్ ఎందుకు పక్కనెట్టారు..? దీని వెనకున్న కారణాలేంటి..? విజయసాయికి ఉన్న పదవులు పీకేసి పక్కనెట్టేంత తప్పు ఆయన ఏం చేశారు..? అనే ప్రశ్నలకు మాత్రం ఇంతవరకూ వైసీపీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో.. అంతటి పెద్దతలకాయనే పక్కనెట్టారంటే ఇక మన పరిస్థితేంటి..? అని సీనియర్లు తలలు పట్టుకుంటున్నారట. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.. సాయిరెడ్డిని పక్కనెట్టడం వెనుక పెద్ద కథే నడుస్తోందట. ఇంతకీ సాయన్నా.. సాయన్నా అని పిలిచే జగన్ ఎందుకు పక్కనెట్టారు..? పక్కనెట్టిన తర్వాత కూడా ఆయనకు అప్పగించిన కీలక బాధ్యతలు ఏంటి..? అసలు ఇప్పుడు వైసీపీలో ఏం జరుగుతోంది..? రెండోసారి కచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరాల్సిందేనని వైసీపీ తొక్కాల్సిన అడ్డదారులన్నీ తొక్కుతోంది.. ఇంకోవైపు గ్యాప్ లేకుండా బటన్ మీద బటన్ నొక్కుతూ జగన్ ఏపీని అప్పుల్లోకి నెట్టేస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లో వైసీపీ అధికారంలోకి రాకూడదని టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేసుకుంటూ వెళున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అరాచకాలు.. ఏయే సామాజికవర్గానికి ఏమేం ఒరగబెట్టారు..? జగన్ చేసిన తప్పులేంటి..? ఇవన్నీ లెక్కలేసుకుని మరీ జనాల్లోకి తీసుకెళ్తున్నారు. ఓవైపు యువగళంతో యువనేత నారా లోకేష్ మరోవైపు వారాహి యాత్రతో పవన్ కల్యాణ్ ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో తనకున్న ఇంటెలిజెన్స్, ప్రభుత్వం తరఫున, ఐ ప్యాక్ టీమ్‌తో సర్వేలు చేయించగా దిమ్మతిరిగే ఫలితాలొచ్చాయట. అందుకే ఇక ఎంత డబ్బైనా సరే ఖర్చుపెట్టి అధికారంలోకి రావాలని వైసీపీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోందట. అందుకే రాబోయే ఎన్నికల్లో పార్టీకి కావాల్సిన ఫండింగ్ వ్యవహారాలన్నీ విజయసాయిరెడ్డికి జగన్ అప్పగించారట. ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించినప్పుడు.. ఇక సమన్వయకర్త, సోషల్ మీడియా అనుబంధ విభాగాలు చూసుకోవడానికి అస్సలు సమయం ఉండదని.. ఫండింగ్ మాత్రమే చూసుకోమని ఈ కీలక బాధ్యతలు జగన్ కట్టబెట్టారట. పైకి అలా ఇద్దరి మధ్య విబేధాలు వచ్చాయని.. పక్కనెట్టారని హడావుడి జరిగినా లోలోపల ఈ బాధ్యతలు కట్టబెట్టి.. పనులన్నీ చక్కబెట్టాలని చెప్పారట.

పార్టీ ఫండింగ్ బాధ్యతలు చేపట్టిన సాయిరెడ్డి తనకంటూ ఒక టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారట. ఈ టీమ్‌తో డబ్బులు ఎలా సేకరించాలి..? ఎవరెవర్ని సంప్రదించాలి..? పార్టీలో భారీగా డబ్బులున్న వాళ్లెవరు..? వైసీపీలో ఉన్న పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు ఎవరు..? ఏయే కంపెనీ నుంచి ఎంతెంత వాటాలు తీసుకోవాలి..? ఎవర్ని టచ్ చేస్తే డబ్బులొస్తాయి..? పార్టీలోకి కొత్తగా వచ్చేవారి దగ్గర్నుంచి ఎంతెంత ఫండ్ తీసుకోవాలి..? ఇలా లెక్కలన్నీ సాయిరెడ్డి తీస్తున్నారట. పార్టీలో లేకుండా బయట వ్యక్తులు వైసీపీకోసం ఫండ్ ఇచ్చేవారెవరు..? ఒక్క మాటలో చెప్పాలంటే విజయసాయి ఇప్పుడు డబ్బుల వేటలో ఉన్నారన్న మాట. స్వతహాగా సీఏ అయిన సాయిరెడ్డి లెక్కల్లో ఆరితేరిన వ్యక్తి. లేనివి ఉన్నట్లు.. ఉన్నవి లేనట్లు చూపడంలో సాయిరెడ్డి తర్వాతే ఎవరైనా అని వైసీపీ కార్యకర్తలు, నేతలు చెప్పుకుంటూ ఉంటారు. ఈ వ్యవహారాలను సాయిరెడ్డి ఎలా చక్కబెడతారో ఏంటో..!సాయిరెడ్డికి పదవులు లేవు.. కేవలం ఢిల్లీలో మాత్రమే పరిమితం అయ్యారనుకుంటున్న టైమ్‌లో తలకుమించిన బరువు బాధ్యతలనే జగన్ కట్టబెట్టారన్న మాట. ఈ పరిస్థితుల్లో సాయిరెడ్డి ఎలా ముందుకెళ్తారు..? ఏ మాత్రం ఇచ్చిన బాధ్యతలకు న్యాయం చేస్తారో.. అసలు ఇందులో నిజానిజాలెంతో తెలియాలంటే మరికొన్నిరోజులు వేచి చూడాల్సిందే మరి.

# ఎంజీబీఎస్ బస్టాండ్‌ను సందర్శించిన మంత్రిపువ్వాడ



ఖమ్మం, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ ఎంజీబీఎస్ టిఎస్ ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించిన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ లోని ప్రయాణికులకు కలిసి మాట్లాడారు. ప్రయాణికులకు అందుతున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, టాయిలెట్స్, ఫాన్స్, సీటింగ్ బల్లాలు, స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి పువ్వాడ అజయ్ ప్రారంభించారు. విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్స్ కు ఒత్తిడి లేకుండా అందుబాటులో ఉన్న విశ్రాంతి గదులను మంత్రి పరిశీలించారు. అనంతరం మె?క్కలు నాటి, బస్టాండ్ లో కలియ దిరిగి తనిఖీ చేసి అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా జిల్లేపల్లి కిరణ్



హైదరాబాద్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ ):బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మీడియా కోఆ ర్డినేటర్ గా జిల్లేపల్లి కిరణ్ నియమితులైనారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఆర్.కృష్ణయ్య గతం లో ఎన్నికల్లో పోతిచేసిన సందర్బాలలో, మీడియా పరంగా ఆయన పడ్డ శ్రమ, చేసిన కృషిని గుర్తించిన ఆర్.కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మీడియా కోఆ ర్డినేటర్ గా నిమమిస్తు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లేపల్లి కిరణ్ మాట్లాడుతూ ఇక ముందు బీసీ సంక్షేమ సంఘం, తరపున రాష్ట్రము లో ఏలాంటి కార్యకరమాలు జరిగిగిన మీడియా పరంగా ముందుంది తన భాద్యతలను నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. తనపై గల నమ్మకం తో తనకు ఈ పదవిని ఇచ్చిన ఆర్, కృష్ణయ్య కు , అందుకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం , రాష్ట్ర అధ్యక్షులు యెర్ర సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూయార్క్‌లో పాఠశాలలకు సెలవుదినంగా దీపావళి పర్వదినం

న్యూయార్క్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హిందువులు ఎంతో ఘనంగా జరుపుకునే దీపావళి పండుగకు న్యూయార్క్ ప్రాధాన్యత కల్పించింది. దీపావళి పర్వదినాన న్యూయార్క్‌లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించింది.ఈ మేరకు నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. దీపావళి రోజున స్కూళ్లకు సెలవు ప్రకటించే చట్టంలో భాగమైనందుకు గర్విస్తున్నట్లు చెప్పారు. 'దీపావళి పర్వదినాన స్కూళ్లకు సెలవు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సాగిన పోరాటం అసెంబ్లీ మెంబర్ జెనిఫర్ రాజ్‌కుమార్, సంఘం నాయకులకు అండగా నిలిచినందుకు గర్వపడుతున్నాను. ఈ ప్రకటనతో దీపావళి ముందుగానే వచ్చినట్లయ్యింది' అని మేయర్ ఎరిక్ అన్నారు.నగరంలోని స్కూళ్లకు దీపావళి రోజున సెలవు ఇవ్వాల్సిందేనంటూ న్యూయార్క్ అసెంబ్లీ సభ్యురాలు జెనిఫెర్ రాజ్‌కుమార్ చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నారు. రెండు దశాబ్దాల తన పోరాటం తర్వాత ఈ విషయంలో విజయం సాధించినందుకు ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా భారతీయులు దీపావళి పండుగను ఘనంగా జరుపుకుంటారు. విదేశాల్లో ఉన్న తెలుగువాళ్లు సైతం ఈ పండుగను ఏటా ఎంతో సందడిగా జరుపుకుంటుంటారు.

# ప్రజా పంపిణీ ద్వారా చిరుధాన్యాలు పంపిణీ చేయాలి : మంత్రులు

అమరావతి, జూన్ 27:రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చిరుధాన్యాలు పంపిణీ చేయాలని, వీటి వినియోగాన్ని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ నిర్ణయించారని మంత్రులు కారుమూరి నాగేశ్వర రావు, బొత్స సత్యనారాయణ అన్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల పౌరసరఫరాల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు కారుమూరి నాగేశ్వర రావు, బొత్స సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ ఎం.డి.వీర పాండ్యన్, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, శ్రీకాకుళం జే.సి. నవీన్ కుమార్, అనకాపల్లి జే.సి. జాన్సీ, ఆరు జిల్లాల పౌరసరఫరాల అధికారులు, తూనికలు కొలతల అధికారులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ దీనిలో భాగంగా చిరు ధాన్యాలు పండించడం వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించి, వారు చిరుధాన్యాల సాగు చేపట్టేలా ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. చిరు ధాన్యాలు పండించే రైతులకు తగిన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, మద్దతు ధర కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామన్నారు.

# జులై 1 నుంచి ప్రారంభం కానున్న ప్రపంచంలోనే అతిపెద్ద పట్టణ పరిశుభ్రత సర్వేగా గుర్తింపు పొందిన స్వచ్ఛ సర్వేక్షణ్

న్యూఢిల్లీ, జూన్ 27:ప్రపంచంలోనే అతిపెద్ద పట్టణ పరిశుభ్రత సర్వేగా గుర్తింపు పొందిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 జూలై 1 నుంచి ప్రారంభం కానున్నది.నా నగరం నా గుర్తింపు (మేరా షెహర్, మేరీ పెహచాన్) పేరిటస్వచ్ఛ సర్వేక్షణ్ అమలు జరుగుతుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ (ఎస్ ఎస్) 2023 నిర్వహణ కోసం కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్షేత్ర స్థాయిలో మదింపు ప్రారంభించింది. ఎస్ ఎస్ 2023 కింద దాదాపు 3,000 మంది మదింపుదారులు 2023జూలై 1నుంచి అధ్యయనం ప్రారంభిస్తారు.4500 కు పైగా . నగరాల పనితీరును అధ్యయనం చేస్తారు. 46 సూచికలు ప్రమాణంగా తీసుకుని జరిగే అధ్యయనం ఒక నెలలో పూర్తవుతుంది అని భావిస్తున్నారు. 2022 మే 24వ తేదీన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ప్రారంభమయ్యింది. వ్యర్థాల నుంచి సంపద సృష్టించడం లక్ష్యంగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ప్రారంభమయింది. శాస్త్రీయ విధానంలో వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ చేసి నిర్వహణ కోసం కార్యక్రమం ప్రారంభమైంది.

పోటీ పర్యవేక్షణ సాధనంగా రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని 2016 లో గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యింది. పరిశుభ్రత లక్ష్యంగా పారిశుధ్య పరిస్థితిని మెరుగు పరిచి నగరాలు స్థిరమైన పారిశుధ్యం,వ్యర్థ పదార్థాల నిర్వహణ లక్ష్యాన్ని చేరుకునేలా ప్రోత్సహించడానికి కార్యక్రమం తొలుత రూపొందింది. పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను మెరుగు పరిచి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించే విధంగా నగరాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వ స్ఫూర్తిని స్వచ్ఛ సర్వేక్షణ్ అందించింది. ఈ సంవత్సరం అధ్యయన కార్యక్రమంలో 10 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద వార్షిక పట్టణ పరిశుభ్రత సర్వేగా స్వచ్ఛ సర్వేక్షణ్ గుర్తింపు పొందింది. నాలుగు త్రైమాసికాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహిస్తారు. మొదటి మూడు త్రైమాసిక అధ్యయనాలు ఇప్పటికే విజయవంతంగా పూర్తయ్యాయి.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 లో మూడవ త్రైమాసికం ఈ సంవత్సరం ప్రవేశపెట్టారు. రాష్ట్రాలు/నగరాలు తమ కార్యకలాపాలు సంసిద్ధత స్థాయి మెరుగు పరుచుకుని సర్వేలో పాల్గొనడానికి సిద్ధమయ్యాయి. గత రెండు నెలల్లో దేశవ్యాప్తంగా నెలకొన్న వడగాలుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛ సర్వేక్షణ్ నాల్గవ త్రైమాసికం అధ్యయనాన్ని 2023 జూలై 1 నుంచి చేపట్టాలని గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 నాల్గవ చివరి త్రైమాసిక అధ్యయన కార్యక్రమాన్ని కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ జోషి ప్రారంభించారు. వర్చువల్ విధానంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ మనోజ్ జోషి "గత 7 సంవత్సరాలుగా అమలు జరుగుతున్న స్వచ్ఛభారత్ మిషన్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ ముఖ్య అంశంగా అమలు జరిగింది. ఈ సంవత్సరం కూడా కార్యక్రమం కొనసాగుతుంది. చిన్న,మధ్యస్థ పరిమాణ నగరాలకు సులభంగా ,ఉపయోగకరంగా స్వచ్ఛ సర్వేక్షణ్ అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ పారిశుధ్యం మెరుగుదల కోసం నిర్వహణ సాధనంగా ఉపయోగపడుతుంది. సిబ్బంది కాకుండా యంత్రాలతో పారిశుధ్య నిర్వహణ జరిగేలా చూడాలి" అని అన్నారు. సఫాయిమిత్ర సురక్ష ప్రాముఖ్యతను శ్రీ మనోజ్ జోషి వివరించారు. వ్యర్థాల ప్రాసెసింగ్‌పై మాట్లాడుతూ మూలం వద్దే వేరుచేయాల్సిన అవసరం ఉందన్నారు. నగరాలను పారిశుధ్యంలో మెరుగ్గా మార్చేందుకు సర్వేక్షణ్ నిరంతరం ప్రేరణ ఇస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, శూన్య వ్యర్థ కార్యకమాల నిర్వహణ, దివ్యాంగులకు అనుకూలమైన మరుగుదొడ్లు, మెరుగైన ప్లాస్టిక్ వ్యర్థ నిర్వహణ, నగరం లోపల ఉండే వీధులను శుభ్రం చేయడం లాంటి 8 అంశాలకు సంబంధించిన ప్రమాణాలపై దృష్టి సారించి స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అమలు జరుగుతుంది. వీటికి ఇచ్చే మార్కులు ఈ సంవత్సరం పెరిగాయి. 'మ్యాన్‌హోల్స్'ను 'మెషిన్ హోల్స్'గా మార్చడం, సఫాయిమిత్ర సురక్షకు ప్రాధాన్యత లభిస్తుంది. ఈ అంశం కింద ఇచ్చే మార్కులు రెండింతలు పెరిగాయి. వేస్ట్ టు వండర్ పార్క్స్ అనే కొత్త సూచికను 2% వెయిటేజ్ తో ప్రవేశపెట్టారు. ప్రాథమికంగా 1 లక్ష కంటే ఎక్కువ జనాభా కలిగిన నగరాలకు కొత్త సూచికగాఎస్ ఎస్ 2023 లో స్వచ్ఛ తులిప్ తరగతిని ప్రారంభించారు. దీనితో పాటు బహిరంగ ప్రాంతాలను శుభ్రపరిచే జాబితాలో రెడ్ స్పాట్‌లు (వాణిజ్య/నివాస ప్రాంతంలో ఉమ్మివేయడం) కూడా కొత్త సూచికగా అమలు జరుగుతాయి.ఆర్ ఆర్ ఆర్ ప్రోత్సాహం - ఆర్ ఆర్ ఆర్ కేంద్రాల పనితీరు పై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ సంవత్సరం నగరాల్లోని అన్ని వ్యర్థాల శుద్ధి సౌకర్యాల వివరణాత్మక సాంకేతిక అంచనా కోసం 40% వెయిటేజీ ఇస్తారు.

నగర పరిశుభ్రతకు సంబంధించి ప్రజల నుంచి టెలిఫోన్ ద్వారా అభిప్రాయాలు సేకరించడంతో 2023 మే 24న స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ప్రారంభమయ్యింది. పరిశుభ్రమైన పరిసరాలు, శుభ్రంగా ఉన్న కాలువలు, స్వచ్ఛమైన మార్కెట్ ప్రాంతాలు మొదలైన అంశాల పట్ల ప్రజలు స్పష్టమైన అభిప్రాయం కలిగి ఉన్నారు అని గత 8 సంవత్సరాలుగా సాగిన అధ్యయనాలు వెల్లడించాయి. పారిశుధ్య సర్వే లో సమర్థత, పారదర్శకతను తీసుకురావడానికి వివిధ మార్గాల ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తారు. లనీబివ టనీతీ ఓఎ అతిబిఎ యాప్ , ఓఎ అతిబిఎ పోర్టల్, ఓఎఉనీల యాప్, స్వచ్ఛత యాప్ , ఖీఖీ కోడ్‌ల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలు 2023 జులై 1 నుంచి తెలియజేయవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు, నగర పాలక సంస్థలు ముఖ్యంగా ఈ సర్వేలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రజల సహకారంతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం సజావుగా సాగింది.

స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రక్రియలో సమస్యలు, అభిప్రాయ సేకరణ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధ్యయనం నిర్వహించే సంస్థ కొన్ని మార్గదర్శకాలు రూపొందించి అమలు చేస్తుంది. అధ్యయనం ప్రారంభించే ముందు అధ్యయనంలో పాల్గొనే సిబ్బందికి ప్రక్రియ, పరికరాల వినియోగంపై శిక్షణ అందిస్తారు. రెండు స్థాయిల నాణ్యత తనిఖీలు నిర్వహిస్తారు. మార్గదర్శకాలు అమలు జరిగేలా చూసేందుకు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు.. సర్వే సజావుగా జరిగేలా కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంది. టూల్‌కిట్, అసెస్‌మెంట్‌లకు సంబంధించిన అంశాలపై రాష్ట్రాలు/నగరాలు సంప్రదించేందుకు జాతీయ బృందం అందుబాటులో ఉంటుంది. అధ్యయన ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రిత్వ శాఖ ఒక ప్రధాన బృందాన్ని కూడా వివిధ నగరాలకు పంపుతుంది. పట్టణ పరిస్థితిలో సమూల మార్పు తెచ్చి చెత్త రహిత నగరాలను అభివృద్ధి చేయడానికి స్వచ్ఛ సర్వేక్షణ్ అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడానికి నగరాలు/పట్టణాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ ఒక వరంగా పనిచేస్తుంది.

# పాత పెన్షను విధానాన్ని పునరుద్దరించాలి

**-రెండవ పేరిజన్ కమిషను కమిటిని నియమించాలి**
**-ఐ.ఆర్. ప్రకటించి పెండింగులోవున్న డి. ఆర్ లువిడుదల చేయాలి**
**-ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోల సంఘం విజ్ఞప్తి**

హైదరాబాద్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రెండవ పేరిజన్ కమిషను కమిటిని నియమించి 1-7-2023 నుండి అమలు పరుచుట అంతవరకు ఐ.ఆర్. ప్రకటించి పెండింగులోవున్న డి. ఆర్ లువిడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. హైదరాబాద్ లోని బడీచౌడి రాష్ట్ర సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, సెక్రటరి జనరల్ చంద్ర శేకర్ లు మాట్లాడుతూ గతం లో ఏప్రిల్ 10 వ తేదిన కూడ అవే సమస్యలపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టరేటుల వద్ద వేలాది మంది పెన్షనర్లతో నిరసరన దీక్ష నిర్వహించగా స్పందించిన ప్రభుత్వము జనవరి 2022 నుండి 1 విడత డి.ఆర్. మరియు మరణిం చిన పెన్షనర్లకు దహనసంస్కారాల నిమిత్తము కనిష్ఠ సహాయము రూ.20,000/- నుండి రూ.30,000/లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందుకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. హైదరా బాదు టిఎస్జిఆర్ఇఏ రాష్ట్రములోని 85% పెన్షనర్ల ల సభ్యత్వము కలిగివున్నందున రాష్ట్ర సంఘ భవనమునకు స్థలము కేటాయించి, భవన నిర్మాణమునకు నిధులు సమకూర్చి టిఎస్జిఆర్ఇఏ సంఘానికి ప్రభుత్వ గుర్తింపు నివ్వాలని కోరారు. పెన్షనర్లకు తీవ్రంగానే వేధిస్తున్న అనారోగ్య సమస్యల నివారణకు మూల్యపెన్షను నుండి 1% మినహా యించి పూర్తి స్థాయిలో సౌకర్యము ఇహెచ్ఎస్ కలుగజేయాలని,పెన్షనర్లు కమ్యుటేషన్ రికవరీ కాలాన్ని 15 సం.ల నుండి 12 సం.లకు తగ్గించాలని కోరారు. డెత్ రిలీఫ్ ఫండు, మెడికల్ రిఇంబర్సుమెంటు బిల్లులు, 2018 తరువాత పదవీ విరమణ పొందిన పెన్షనర్ల వివిధ రకాల పెన్షనరి సదుపాయముల బిల్లులు వెంట వెంటనే చెల్లించాలని,5. రూ.లు 398/ లకే వేతనంపై నియమించబడిన స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి తదను సారంగా పెన్షను చెల్లించాలని కోరారు.నూతన పెన్షను విధానాన్ని రద్దు పరచి పాత పెన్షను విధానాన్ని పునరుద్దరించాలని కోరారు. ఇతర సమస్యలపై పెన్షనర్ల సంఘ ప్రతిని ధులతో ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రతి మూడు నెల ల కొకసారి సమావేశము నిర్వహించి చర్చించి పరిష్కరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోల సంఘం, టిఎస్జిఆర్ఇఏ ఏ జెయెసిలోను సభ్యత్వము కలిగిలేదు. జెయెసి ల పేరిట ఇచ్చే ప్రకటనలతో మా సంఘానికి సంబంధములేదని పేర్కొన్నారు. నేటి నుండి 30 రోజుల వరకు సమస్యలు సుహ్రుద్భావ వాతావరణంలో పరిష్క రింబడ నట్లైతే తదుపరి వేలాది మంది పెన్షనర్ల తో రాష్ట్ర రాజధానిలో ఆందోళన కార్యక్రమము నిర్వహిస్తామని హెచ్చరించారు.




# సామజిక తెలంగాణతోనే బీసీలకు రాజ్యాధికారం

**-బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్**



హైదరాబ్బాద్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సామజిక తెలంగాణ తోనే బీసీ లకు రాజ్యాధికారం సాధ్యమని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు.మంగళవారం విద్యా నగర్ బీసీ భవన్ లో విలేకరుల సమావేశం లో కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని గంపెడాశతో సబండవర్గాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందుండి పోరాడడం వల్లే రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన త్యాగదనుల సమాధులపై పునాదులు నిర్మించుకొని రెండు దఫాలు అధికారం చేపట్టిన కెసిఆర్ బీసీల అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని, ఉమ్మడి రాష్ట్రంలోనే బీసీల బతుకులు బాగుండేవని అన్నారు. రాష్ట్రము లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, గురు కుల పాఠ శాల లకు స్వంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రాంతీయ అభిమానాన్ని అడ్డం పెట్టుకొని మరో మారు అధికారంలోకి రావాలని కెసిఆర్ పగటి కలలు కంటున్నారని, మరో మారు మోసపోవడానికి బీసీలు సిద్ధంగా లేరని వచ్చే ఎన్నికలలో సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా బీసీ సేన పనిచేస్తుందని తెలిపారు. బీసీలను కులాల పేరుతో విడదీసి ఓటర్లు గానే అన్ని రాజకీయ పార్టీలు చేస్తున్నాయని, మా జనాభా ఎంతో చట్టసభల్లో మా వాటా అంత కావాలి అన్న నినాదంతో బీసీ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బీసీ చైతన్య సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో,బీసీలకు , 60 శాతం సీట్లు కేటాయించే పార్టీకి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెటిక హేమంత్ సెలేటి వెంకటేష్, వెంకటప్ప, మహేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాటజీ మీటింగ్‌లో నేతల మధ్య వర్గపోరు

**-నేతలపై దుష్ప్రచారాలు చేసే దారిద్ర్యం కాంగ్రెస్ పార్టీలో దాపురించింది-ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

న్యూ ఢిల్లీ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కాంగ్రెస్ పార్టీలో నేతలపై దుష్ప్రచారాలు చేసే దారిద్ర్యం దాపురించిందని ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ స్ట్రాటజీ మీటింగ్‌కు హాజరయ్యే ముందు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తనపై నాలుగేళ్లుగా పార్టీలో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. పార్టీ కోసం ఎంతో చేసిన తనను ప్రశ్నించడం ఆవేదన గురి చేస్తుందన్నారు. ఇంత బతుకు బతికి కాంగ్రెస్‌లో ఇలాంటి పరిస్థితులు చూస్తానని ఎన్నడూ అనుకోలేదని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు స్వయంగా రాహుల్ గాంధీ పిలిస్తేనే ఢిల్లీకి వచ్చానని జగ్గారెడ్డి తెలిపారు. పార్టీకి సంబంధించి పరిస్థితిలో రాష్ట్రంలో ఎలా ఉన్నాయో కూడా వివరిస్తానని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## స్ట్రాటజీ మీటింగ్‌లో నేతల మధ్య వర్గపోరు

ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు స్ట్రాటజీ సమావేశం మొదలైంది. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో పొంగిలేటి చేరిక సభ, భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభను ఒకేసారి ఉమ్మడిగా నిర్వహించాలని రేవంత్‌రెడ్డి వర్గం సూచించిందని, అయితే, దీన్ని భట్టి వర్గం పూర్తిగా వ్యతిరేకించినట్లుగా తెలిసింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలోనే ఇది చోటు చేసుకోవడం విస్మయానికి గురి చేస్తున్నది. ఇప్పటికే పార్టీలో అందరినీ కలుపుకొని పోవాలని సూచిస్తున్న ఢిల్లీ పెద్దలకు ఏం చేయాలో అర్థం కానీ పరిస్థితి నెలకొన్నది.

# నేత్రానందపర్వంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మతల్లి కళ్యాణమహోత్సవము



ఖమ్మం, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కాలవ్వొడ్డు మున్నేర్ బ్రిడ్జి ప్రాంతంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా ఆషాడం మాసం రెండవ మంగళవారాన్ని పురస్కరించుకుని రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణన్ని అంగరంగ వైభవంగా మంగళ స్థానాలతో, ముత్యాల తలంబ్రాలతో, అర్చకుల వేదమంత్రోచ్ఛరణలు, మేళ తాళాల నడుమ కన్నుల పండువగా జరిగిందని, ఆలయ పూజారి ఉప్పిసాయి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వచ్చిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య చేతుల మీదుగా మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారుగా 1500 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రవి, యాదగిరి, సైదులు చౌదరి, శివ, సాయి, ఉపేందర్ పాల్గొన్నారు.

# ఐటి రిటైర్డ్ కమిషనర్ ఇంట్లో భారీ చోరీ..

హైదరాబాద్, జూన్ 27:హైదరాబాద్‌లో భారీ చోరీ జరిగింది. అది కూడా ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ కమిషనర్ శామ్యూల్ ఇంట్లో జరగడం సంచలనంగా మారింది. ఇందులో మరో ట్విస్ట్ కూడా ఉంది. ఈ చోరీ వెనుక ఓ పోలీసు అధికారి హస్తం ఉన్నట్లు దొంగలు చెప్పడం సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. భూమి కొనుగోలు చేస్తానంటూ రిటైర్డ్ కమిషనర్ శామ్యూల్‌కు సురేందర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఈ క్రమంలో తరచుగా రాకపోకలు సాగించాడు. ఈ క్రమంలోనే తాజాగా ఇంటికి వచ్చిన సురేందర్.. తన వెంట టిఫిన్, కొబ్బరి నీళ్లు తీసుకువచ్చాడు. ఆ కొబ్బరి నీళ్లలో మత్తు మందు కలిపాడు.కొబ్బరి నీళ్లు తాగిన వెంటనే శ్యామ్యూల్ స్పృహతప్పి పడిపోయాడు. ఇదే ఛాన్స్‌గా భావించిన సురేందర్.. ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. రూ.5 లక్షల నగదుతో పాటు 30 తులాల బంగారం చోరీ చేశాడు. అనంతరం పారిపోయాడు. ఆ తరువాత స్పృహలోకి వచ్చిన శ్యామ్యూల్.. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడు సురేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా.. సంచలన విషయాలు బయటపెట్టాడు. తన వెనుక ఒక ఎస్సై హస్తం ఉన్నట్లు నిందితుడు సురేందర్ వెల్లడించాడు. నిందితుడు చెప్పిన సమాచారం సంచలనం రేపడంతో ఆమేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# సైన్యాన్ని అడ్డుకుంటున్న స్థానిక మహిళలు



ఇంఫాల్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : దాదాపు రెండు నెలల నుంచి హింసాత్మక సంఘటనలతో అట్టుడికిపోతున్న మణిపూర్ రాష్ట్రాన్ని చక్కదిద్దేందుకు వచ్చిన సైన్యాన్ని స్థానిక మహిళలు అడ్డుకుంటున్నారు. సైనిక వాహనాలు నడవకుండా పెద్ద ఎత్తున రోడ్లపైకి చేరుతున్నారు. కొన్ని చోట్ల రోడ్లను తవ్వేస్తున్నారు. వీరి రక్షణతో హింసాత్మక నిరసనకారులు తప్పించుకుంటున్నారు. దీంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పునరుద్ధరణకు తమకు సహకరించాలని సైన్యం ట్విటర్ వేదికగా ప్రజలందరినీ కోరింది. మణిపూర్ రాష్ట్రంలో మే నెల నుంచి ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. గృహదహనాలు, వాహనాలను తగులబెట్టడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. శాంతిభద్రతల పునరుద్ధరణ కోసం భారత సైన్యంలోని స్పియర్స్ కార్ప్స్ ఈ రాష్ట్రానికి వచ్చింది. కానీ స్థానికులు వీరికి సహకరించడం లేదు. ఉద్దేశపూర్వకంగానే అనేక రకాలుగా అడ్డంకులు సృష్టిస్తున్నారు. దీంతో స్పియర్స్ కార్ప్స్ మంగళవారం ఇచ్చిన ఓ ట్వీట్‌లో, విషమ పరిస్థితుల్లో ఉన్నవారి ప్రాణాలు, ఆస్తులను సకాలంలో కాపాడవలసి ఉంటుందని, ప్రజలు సమర్థనీయంకాని రీతిలో అడ్డంకులు సృష్టించడం వల్ల తాము సకాలంలో స్పందించడానికి విఘాతం కలుగుతుందని తెలిపింది. రెండు రోజుల క్రితం తూర్పు ఇంఫాల్‌లోని ఇథం అనే గ్రామంలో సైన్యం, మహిళా నిరసనకారుల మధ్య ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే. మహిళలు సైన్యాన్ని నిరోధించడం వల్ల 12 మంది తీవ్రవాదులు తప్పించుకుపోయారు. ఈ నేపథ్యంలో మణిపూర్‌లో శాంతిభద్రతల పునరుద్ధరణకు తమకు సహకరించాలని రాష్ట్ర ప్రజలను సైన్యం కోరింది. మణిపూర్‌లోని మహిళా యాక్టివిస్టులు ఉద్దేశపూర్వకంగానే సైన్యం ప్రయాణించే మార్గాల్లో అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపింది. భద్రతా దళాల కార్యకలాపాలకు విఘాతం కలిగిస్తున్నారని తెలిపింది. ఇబ్బందుల్లో ఉన్నవారిని కాపాడటానికి, వారి ఆస్తులను రక్షించడానికి భద్రతా దళాలు సకాలంలో స్పందించవలసి ఉంటుందని, ఈ విధంగా అడ్డంకులు సృష్టించడం వల్ల భద్రతా దళాల కార్యకలాపాలకు విఘాతం కలుగుతుందని తెలిపింది. మణిపూర్ రాష్ట్రానికి సహాయపడటానికి తమకు సహాయపడాలని, శాంతిభద్రతల పునరుద్ధరణ కోసం తాము చేసే ప్రయత్నాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని భారత సైన్యం కోరుతోందని వివరించింది.

# విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణ

- అక్రమ రవాణా కట్టడికి సరిహద్దులలో ఆరు చెక్ పోస్ట్ లు
- రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారిని రక్షించేందుకు శిక్షణ కార్యక్రమాలు
- ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా వుండాలి
- ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి రివార్డులు
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్



ఖమ్మం, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ తో పాటు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ అన్నారు. మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల ద్వారా కట్టడి చేయాలన్నారు. ఏసీపీలు తరచూ చెక్ పోస్ట్ లను సందర్శించి తనిఖీ చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరస్తుల కదలికపై నిఘా ఉండాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా విధిగా హోటల్స్, లాడ్జీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. కూసుమంచి నుండి ఖమ్మం రూరల్ వరకు శ్రీశ్రీ సర్కిల్ నుండి తల్లాడ వరకు, తిరుమలాయపాలెం రోడ్డు, తల్లాడ నుండి సత్తుపల్లి వరకు ఇల్లందు రోడ్డు కామేపల్లి వరకు అయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారుల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా వున్న నేపథ్యంలో బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని ఫాస్ట్ ఎయిడ్,సిపీఆర్ ద్వారా రక్షించేందుకు,అదేవిధంగా అత్యవసర,మెడికల్ సర్వీసులకు సమాచారం ఇచ్చేందుకు రహదారుల వెంట వున్న పెట్రోల్ బంక్ లు, హోటల్స్,దుకాణాలు,డాబాల యజమానులకు అందులో పనిచేస్తున్న కార్మికులకు ప్రథమిక చికిత్స,సిపీఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలను పరిరక్షించటంతో పాటు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా వుండాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించి పరిపాలనా పరమైన ముందస్తు ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, క్షేత్రస్థాయిలో ఎంతమంది సిబ్బందిని విధుల్లో పెట్టాలి తదితర అంశాలపై పూర్తి స్పష్టత కలిగి ఉండాలని పెర్కొన్నారు. సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టతతో ఉండాలన్నారు.ఎన్నికల సంబంధిత పాత నేరాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు అవగాహన వుండాలని అన్నారు. జిల్లాలో 163 కేంద్రాలలో జరగనున్న గ్రూప్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫంక్షనల్ వర్టికల్ అమలలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులు అందజేశారు. సమావేశంలో ట్రైనీ ఏఎస్పీ అవినాష్ కుమార్, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు ప్రసన్న కుమార్, గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, వెంకటస్వామి, వేంకటేశ్వర్లు, సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# కరెంట్ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**వర్షాలు కురుస్తున్నందున కరెంట్ ఇబ్బందులు ఉంటే అధికారులకు సమాచారం అందించాలి**

**మెదక్ ట్రాన్స్‌కో ఎస్ఈ జానకీరాములు**

మెదక్, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి):ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడం, ఈదురుగాలులు వీస్తున్నందున కరెంట్ విషయంలో రైతులు, ఇతర గృహ విద్యుత్తు వినియోగదారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) జానకీరాములు తెలిపారు. జిల్లాలోని ఆయా పట్టణాలు, గ్రామాల్లోని ఇళ్ళల్లో, పొలాల వద్ద కరెంట్ పరికరాలను తడిచేతితో తాకరాదన్నారు. అలాగే కరెంట్ పోల్స్‌ను కూడా ఎవరూ ముట్టుకోవద్దన్నారు. ఇటీవల చాలా మంది రైతులు గ్రామాల్లో, పొలాల్లో తెలిసీ తెలియక సరైన జాగ్రత్తలు తీసుకోకుండా లైన్లకు, ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలి మృత్యువాత పడుతున్నారని ఎస్ఈ జానకిరాములు పేర్కొన్నారు. రైతులు ఎవరూ తొందరపడి కరెంట్ వైర్లు, లైన్లను తాకరాదని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కరెంట్ తీగలు తెగిపడినా, ఏదైనా ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్లు ఉంటే వెంటనే ఆ ప్రాంతం లోని ఆఫీస్, లైన్‌మన్, ఏఈలకు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రిసిటీ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

# మత్తడి స్థలంలో పశువుల సంతను పునర్ ప్రారంభించిన తుల్జా భవాని రెడ్డి



వరంగల్, జూన్ 27:చేర్యాల మండల కేంద్రంలోని పెద్ద చెరువు మత్తడి స్థలంలో జరిగే పశువుల సంతను దాదాపు మూడు సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కూతురు తుల్జా భవాని రెడ్డి ప్రారంభించారు. మూడు సంవత్సరాల క్రితం మత్తడి స్థలాన్ని కొన్నామని దాని చుట్టూ సిమెంట్ పలకలు వేసి ఎవరిని కూడా లోనికి అనుమతించకపోవడంతో పశువుల సంత కూడా జరగడం లేదు. ప్రస్తుతం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కూతురు తన పేరిట ఉన్న మత్తడి స్థలాన్ని మున్సిపాలిటీకి ఇస్తున్న అని చెప్పడంతో అక్కడ పశువుల సంతను తుల్జా భవాని రెడ్డి చేతుల మీదుగానే స్థానిక నాయకులు ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా ఎదురుపడిన భవాని రెడ్డితో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి తాను మిమ్మల్ని ప్రేరేపించి ఇదంతా చేయిస్తున్నానని ఎమ్మెల్యే అంటున్నారని అనడంతో తుల్జా భవాని రెడ్డి స్పందిస్తూ.. తాను కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని చూడడం ఇదే మొదటిసారి అని అన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఇరిగేషన్ అధికారులను కానీ ఇతర అధికారులు కానీ స్వేచ్ఛగా పని చేసుకొనిచ్చానని, ప్రస్తుతం ఎమ్మెల్యే అధికారులను కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని తాను చెప్పినట్టుగా వినే విధంగా బెదిరిస్తున్నారని, అధికారులు ఎవరికీ తలొగ్గకుండా పనిచేయాలన్నారు. గతంలో దాదాపు 100 సంవత్సరాల క్రితం నుండి కూడా మత్తడి నీరు చేర్యాల ప్రధాన రహదారి పక్కన ఉన్న డ్రైనేజీలో నుండి వెళ్తూ కుడి చెరువులో కలిసేదని, మత్తడి నీరు ప్రకృతిరీత్యా ఎటు ఒంపు ఉంటే అటు వెళ్తుందని, అలా కాదని కొత్తగా మత్తడి భూమిలో నుండి కాలువలు తీసి రైతుల భూములను కూడా లాక్కొని కెనాల్ నిర్మిస్తామనడం సరికాదన్నారు. ఈ ముత్తడి భూమిలో ఇప్పటినుండి పశువుల సంత యథావిధిగా కొనసాగుతుందన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి, అతని బినామీలకు కలిపి దాదాపు 1000 ఎకరాల భూమి ఉంటుందన్నారు. స్థానికేతరుడు కాబట్టే స్థానిక ప్రజలను దోచుకుంటున్నాడని ఆరోపించారు. చేర్యాల ప్రజలు ప్రతిది గమనిస్తున్నారని, త్వరలోనే అధికార పార్టీకి గట్టి గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు కొమ్ము నర్సింగరావు, దాసరి కళావతి, మత్తడి పరిరక్షణ సమితి చైర్మన్ అవుశర్ల యాదయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్, సిపిఎం మండల కార్యదర్శి వెంకట్ మావో, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గురాజు, పిఎసిఎస్ డైరెక్టర్ వెలుగుల శ్రీనివాన్, కాంగ్రెస్ నాయకులు వెలుగల దుర్గయ్య, దాసరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం -ఎంపీపీ పంద్రా

ఆదిలాబాద్, జూన్ 27:మృతి చెందిన దేవేందర్ కుటుంబానికి అండగా ఉంటామని ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జయవంతరావు, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ భరోసా ఇచ్చారు.

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలానికి చెందిన దేవేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దేవేందర్ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని అన్నారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరిడ్ల ప్రభాకర్, బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, లంబాడ జేసి నాయకులు నారాయణ సామాజిక కార్యకర్త అంజద్ ఖాన్ పాల్గొన్నారు.

# అశోక్ మృతదేహానికి నివాళులర్పించిన పొంగులేటి శీనన్న సైన్యం



ఖమ్మం, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండలం పెద్దగోపతి గ్రామపంచాయతీ అనంతారం గ్రామానికి చెందిన తప్పెట అశోక్ గుండెనొప్పితో మృతి చెందాడు. ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పొంగులేటి శీనన్న సైన్యం నాయకులు పెద్దమునగాల గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్, దొడ్డ బాబు, దండు కృష్ణ, పరసగాని గోవిందరావు, గండమాల జయరాజ్, తప్పేట జక్కరి, పెద్దగోపతి యూత్ అధ్యక్షులు ఊటుకూరి రంజిత్, తప్పెట అశోక్, నరేంద్ర నాయుడు, బండారు శ్రీను, కావూరి శ్రీను, పునాటిబాబు చిన్నబాబు, పదిమల నరేష్, నవీన్, మత్స్యశాఖ సెక్రటరీ దేవరకొండ కొండలు, జెట్టి కృష్ణ, అగస్టీన్, అనుమాల కృష్ణ, ముదుసు సిద్దు, బాలు, వెంకట్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు, ఆర్తులకు వృద్ధులకు, మారుమూల ప్రాంతాలకు రెడ్ క్రాస్ సేవలను విస్తరించాలి

మెదక్, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి):నిరుపేదలకు, ఆర్తులకు వృద్ధులకు, మారుమూల ప్రాంతాలకు రెడ్ క్రాస్ సేవలను విస్తరించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ అధ్యక్షులు, కలెక్టర్ శ్రీ రాజర్షి శా అన్నారు. నేడు నూతనంగా ఎన్నుకోబడిన మెదక్ రెడ్ క్రాస్ కమిటీ కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అలాగే రక్త నిధి కేంద్రాన్ని, అలాగే వృద్ధులకు ఆశ్రమాన్ని మరియు ఇతర సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి పక్కా భవనానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలని మెదక్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కలెక్టర్ గారిని కోరడం జరిగింది, అలాగే ప్రస్తుతమున్న కలెక్టరేట్ కాంప్లెక్స్ లో తమకు కేటాయించిన మూడోవంతస్తులోని 301 రూమును ఇప్పించవలసిందిగా కోరగా నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్ లో ఒక రూమును కేటాయిస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. రక్త నిధి కేంద్రాన్ని మరియు వృద్ధాశ్రమాన్ని నిర్మించడానికి తప్పకుండా ప్రయత్నిస్తానని కలెక్టర్వ గారు సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.రెడ్ క్రాస్ సభ్యులు కలెక్టర్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది.నిరుపేదలకు ఆర్తులకు వృద్ధులకు మారుమూల ప్రాంతాలకు రెడ్ క్రాస్ సేవలను విస్తరించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ అధ్యక్షులు కలెక్టర్ శ్రీ రాజర్షిశా అన్నారు నేడు నూతనంగా ఎన్నుకోబడిన మెదక్ రెడ్ క్రాస్ కమిటీ కలెక్టర్ గారిని కలవడం జరిగింది అలాగే రక్త నిధి కేంద్రాన్ని అలాగే వృద్ధులకు ఆశ్రమాన్ని మరియు ఇతర సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి పక్కా భవనానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలని మెదక్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కలెక్టర్ గారిని కోరడం జరిగింది అలాగే ప్రస్తుతమున్న కలెక్టరేట్ కాంప్లెక్స్లో తమకు కేటాయించిన మూడోవంతస్తులోని 301 రూమును ఇప్పించవలసిందిగా కోరగా నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్ లో ఒక రూములు కేటాయిస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు రక్త నిధి కేంద్రాన్ని మరియు వృద్ధాశ్రమాన్ని నిర్మించడానికి తప్పకుండా ప్రయత్నిస్తానని చెప్పారు సభ్యులందరూ క్రాస్ శాఖ అధ్యక్షులు అయిన కలెక్టర్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది


శ్రీ త్యాగరాయ గాన సభ సౌజన్యంతో

అందరికీ ఆహ్వానము

AKSHAGNA PUBLICATION

అక్షజ్ఞ పబ్లికేషన్స్ ప్రచురించిన ముళ్ళపూడి వారి కథాసంపుటి



ఆవిష్కరణ

హాస్యానందం నిర్వహించిన శ్రీ ముళ్ళపూడి హాస్య కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం



బహుమతి పొందిన కథల సంపుటి ఆవిష్కరణ

ప్రముఖ రచయిత శ్రీముళ్ళపూడి వెంకటరమణ 92వ పుట్టిన రోజు వేడుకలు

తేదీ 29.06.2023 గురువారం ఉదయం10 గంటలకు

వేదిక కళా సుబ్బారావు కళా వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ, హైదరాబాద్

డా॥ శరత్ కుమార్ చే బాపూరమణల చిత్రగీత నృత్యాంజలి

మీతో పాటు పాల్గొనే ముఖ్య అతిథులు

శ్రీ ఓలేటిపార్వతీశం ప్రముఖ కవి- ప్రాసంగికులు

శ్రీ శివనాగేశ్వర రావు ప్రముఖ సినీ దర్శకులు

శ్రీ జి.గోపాల్ యాదవ్ సమతాగోపాల్ కళా నిలయం

శ్రీమతి భావరాజు పద్మిని ప్రముఖ కవయిత్రి-పబ్లిషర్

శ్రీమతి ముళ్ళపూడి శ్రీదేవిగారు తొలి కాపీ స్వీకరించి, విజేతలకి బహుమతి ప్రదానం చేస్తారు.

శ్రీ పి.రాము హాస్యానందం సంపాదకులు

శ్రీ వెంకట్ అక్షజ్ఞ పబ్లికేషన్స్

వ్యాఖ్యాత శ్రీ బి.ఎస్.శర్మ

నిర్వహణ కళారత్న బిక్కి


# పాడి కౌశిక్ రెడ్డి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**- డిజిపి అంజని కుమార్ ను కలిసిన తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ**

హైదరాబాద్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈనెల 22వ తారీకు జరిగిన సంఘటన హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జి ఎస్ ఆర్ టి వి కెమెరామెన్ పైనఅనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా కిడ్నాప్, చేసి బంధించి ,కొట్టి ముదిరాజ్ జాతి పైన అనుచిత వ్యాఖ్యలు చేసి సభ్య సమాజం తలదించుకునే విధంగా సమాజంలో మాట్లాడలేని విధంగా బూతులు తిడుతూ అడ్డగోలుగా మాట్లాడుతూ జాతి యొక్క హక్కులకు భంగం కలిగించే విధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మీద కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ డిజిపిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం సంఘం నేతలు మిడియాతో మాట్లాడుతూ ఇతను ఎమ్మెల్సీ పదవికి తగిన వ్యక్తి కాదని అతని మాటలతో సమాజానికి నిరూపితమైనదని అన్నారు. డిజిపి ని కలిసిన వారిలో తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పోల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్, జగన్మోహన్ ముదిరాజ్ , పగిడాల సుధాకర్ ముదిరాజ్, గుండు నరసింహ ముదిరాజ్ ,నీరజ ముదిరాజ్ ,లక్ష్మణ్ ముదిరాజ్, మురళీకృష్ణ ముదిరాజ్ కృష్ణ మనోహర్ ముదిరాజ్ డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్ హరికాంత్ ముదిరాజ్ బాలు ముదిరాజ్ హరికాంత్ ముదిరాజ్ స్వర్ణలత ముదిరాజ్ శ్యామల ముదిరాజ్ ,రఘునీ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, ప్రశాంత్ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ విభజనను తగ్గించి & అందరికీ న్యాయాన్ని అందించడం కోసం ఇసేవా కేంద్రాలు

న్యూఢిల్లీ, జూన్ 27:న్యాయస్థానాలకు సంబంధించిన పౌర కేంద్రిత సేవలను, కేసు సంబంధిత సమాచారాన్ని అందరు వాటాదారులు సౌకర్యవంతంగా లబ్ది పొందేలా 25 హైకోర్టుల కింద 815 ఇసేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఇసేవా కేంద్రాల గురించి: న్యాయవాదులు, కక్షిదారులకు ఇ ఫైలింగ్ సేవలను అందించడం ద్వారా డిజిటల్ విభజనకు వంతెనగా ఇసేవా కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. అన్ని హైకోర్టులు, పైలెట్ ప్రాజెక్టుగా ఒక జిల్లా కోర్టు సహా అన్ని కోర్టు సముదాయాలలోనూ వీటి ఉనికి కోసం విస్తరణ జరుగుతోంది. న్యాయవాది లేదా కక్షిదారు అవసరమైన సౌలభ్యతకు సంబంధించిన సమాచారం, ఇఫైలింగ్‌ను అందించే ఉద్దేశ్యంతో కోర్టు సముదాయాల ప్రవేశద్వారాల వద్ద ఇసేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

భారత దేశపు తొలి ఇ- రిసోర్స్ కేంద్రాన్ని 30 అక్టోబర్ 2020న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ప్రారంభించారు. న్యాయకౌశల్ పేరిట వెలిసిన ఇ- రిసోర్స్ కేంద్రం భారత సుప్రీం కోర్టులోనూ, దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టుల్లోనూ, జిల్లా కోర్టుల్లోనూ కేసులను ఇ-ఫైలింగ్ చేసే సౌకర్యాన్ని కల్పిస్తుంది.

ఇది ఆన్‌లైన్ ఇ-కోర్టు సేవలను అందుకోవడంలో న్యాయవాదులకు, కక్షిదారులకు తోడ్పాటు అందిస్తూ, సాంకేతికతను భరించలేనివారికి సహాయకునిగా ఉంటుంది. ఇది దేశవ్యాప్తంగా కేసులను ఇ-ఫైలింగ్ చేసే సౌకర్యాన్ని కల్పించడం, దృశ్యమాధ్యమం ద్వారా విచారణ జరపడం, స్కానింగ్, ఇ-కోర్టు సేవలను అందుబాటులోకి తేవడం సహా కాలాన్ని ఆదా చేయడం, శ్రమను నివారించడం, దూరప్రాంతాలకు ప్రయాణించడం, ఖర్చులను ఆదా చేయడం వంటి లాభాలను అందిస్తుంది.

# జనసేనాని వారాహి విజయయాత్రకు రెండు రోజులు

అమరావతి, జూన్ 27:బ్రేక్ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉభయ గోదావరి జిల్లాలలో వారాహి విజయ యాత్ర పేరుతో పర్యటన చేస్తున్నారు.. అయితే ఈ పర్యటనకు రెండు రోజులు విరామం ప్రకటించారు.. పవన్ కల్యాణ్ ఉపవాస దీక్షలో ఉండటంతో ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారు.. దీంతో భీమవరంలో నేడు జరగాల్సిన పార్టీ కార్యకర్తల సమావేశాన్ని కొన్ని గంటలు వాయిదా వేసి అనంతరం నిర్వహించారు..

వైద్యుల పవన్ కల్యాణ్ కు వైద్య పరీక్షలు నిర్వహించి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవల్సిందిగా సూచించారు.. దీంతో రెండు రోజుల పాటు వారాహి విజయ యాత్రను వాయిదా వేస్తున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి..

# కోచింగ్‌కై దరఖాస్తుకు మరో ఐదురోజులే

మెదక్, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి):షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్ నందు సివిల్స్ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్ కై దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేదీ జూలై రెండవ తేదీయే అని స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు.ఇప్పటివరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 2300 మంది దరఖాస్తు చేసుకున్నారని అందులో అత్యధికంగా (174మంది) నల్లగొండ జిల్లా నుంచి, వందకు పైగా మంది సూర్యాపేట (150), ఖమ్మం (130), కరీంనగర్ (103), నిజామాబాద్ (103) జిల్లాలనుంచి దరఖాస్తు చేసుకున్నట్లు, డెబ్బై కి పైగా దరఖాస్తులు భద్రాద్రి , జోగులాంబ, మహబూబ్ నగర్, మహబూబాబాద్, మంచిర్యాల, నాగర్కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాల వచ్చాయని తెలిపారు. అతి తక్కువ దరఖాస్తు లు మేడ్చల్ (23), మెదక్ (28), జనగాం (30), యాదాద్రి (31) జిల్లాల నుంచి తమకు నమోదయ్యాయని తెలిపారు.రాత పరీక్షను హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ లలో జూలై నెల 9 వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. 100 ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష, 40 ప్రశ్నలు కలిగిన సి-శాట్ పరీక్ష మొత్తం 140 ప్రశ్నలు కల ఈ పరీక్షను రాసేందుకు సమయం మూడు గంటలు అని తెలియజేశారు. రాత పరీక్షను అప్లై చేసిన అభ్యర్థులు తమకు అనుకూలమైన, ఎంపిక చేసుకున్న నగరము / పట్టణము నందు రాయవచ్చునని తెలిపారు.ఈ పరీక్ష ద్వారా వందమందిని ఎంపిక చేస్తామని అందులో 75 సీట్లు షెడ్యూల్డ్ కులాల వారికి, 15 సీట్లు వెనుకబడిన తరగతుల వారికీ, 10 సీట్లు షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించడం జరిగిందనీ తెలిపారు. మొత్తంలో 33.33% మహిళలకు, 5% వికలాంగులకు చెందుతాయని తెలిపారు. 2022-23వ సంవత్సరం లో 18 మంది ప్రిలిమ్స్ నందు ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష రాసారని, అందులో ముగ్గురు ఇంటర్వ్యూ కు ఎంపిక అయి ఢిల్లీకి వెళితే ఒకరికి 885 వ ర్యాంకు వచ్చిందని ఎఖీూ (ఎనిఇనీఎవ ఎజీలీ) లేదా ఎఖీూ (అబీబబినీఎబ) పోస్టు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ సంవత్సరం మెయిన్స్ కోచింగ్ కొరకు 21 మంది ఎంపిక అయ్యారని, వారికి స్టడీ సర్కిల్ లో కోచింగ్ ఏర్పాటులతో పాటు ఆన్లైన్ సబ్స్క్రిప్షన్లను కూడా ఏర్పాటు చేసి ఒక్కో మెయిన్స్ విద్యార్థిపైన ఒకటిన్నర లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.కాబట్టి సివిల్ సర్వీసెస్ ఆశావహులైన పట్టభద్రులు, రాష్ట్ర స్టడీసర్కిల్ నందు ప్రవేశం పొందే ఈ అవకాశం వినియోగించుకునేందుకు ప్రవేశపరీక్షకై ఆఖరు తేదీ అయిన జూలై 2వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు.ఆన్లైన్ దరఖాస్తుకై లిలిలి.బిబబిబీటుఎఇతితీఇశ్రీవ.ఇనీ.తిని నందు చూసి అప్లై చేసుకోవాలని షె.కు. స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు

# కార్మికుల పక్షపాతి మంత్రి పువ్వాడ..

ఖమ్మం, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): మంగళవారం ఖమ్మంనగరం వీడియోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో బీఆర్టియు రాష్ట్ర కార్యదర్శి పాల్వంచ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కమర్థపు మురళి,మంత్రి పీఏ కిరణ్ మాట్లాడుతూ...ఆటో కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఖమ్మంలో ప్రతి ఒక్క ఆటో కార్మికుడికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండేది మంత్రి అజయ్ మాత్రమే అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఆటో కార్మికుడికి హెల్త్ కార్డులు అందజేసిన ఘనత మంత్రి అజయ్ కుమార్ దే అని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి అండగా నిలవాలి అని కోరారు. ఈ సమావేశంలో బీఆర్టియు కార్మిక విభాగం అధ్యక్షులు యండి.పాష, మున్సిపల్ కార్మిక విభాగం అధ్యక్షులు బుర్రి వినయ్, ఆటో యూనియన్ నగర కమిటీ సభ్యులు సెల్వరాజు, గుప్త, మేష ఆంజనేయులు, జానీ, మహేష్, రామకృష్ణ, సలీం, నాయుడు, ముల్లర్, రెడ్డి, ఖమ్మం నగరంలోని 56 ఆటో అడ్డాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంగిత జ్ఞానం లేని వ్యక్తిగా నిలిచిన గ్రీకువీరుడు

## –మంత్రి కేటిఅర్ పై నిప్పులు చెరిగిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రభాకర్

హైదరాబాద్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఉప్పల్ లోని స్కై వాక్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన గ్రీకువీరుడు,లీకు వీరుడు అది ఒక అధికారిక కార్యక్రమం అని తెలిసి కూడా అక్కడ రాజకీయం మాట్లాడి ఇంగిత జ్ఞానం లేని వ్యక్తిగా నిలిచిపోయాడని బీజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ లో అడుగుపెడుతున్న మున్సిపల్ మంత్రికి ఉప్పల్ ప్రజలు స్వచ్చందగా మాట ఇచ్చి మాట తప్పిన మంత్రి అంటూ ఉప్పల్ ప్రజలు ముచ్చమటలు పట్టించి నీళ్ళు తాగించారన్నారు.. ఇక్కడి పరిస్థితి ఎదురీత,నల్ల బెలూన్ల ఎగురవేత, వ్యాపార వేత్తల బంద్ నిరసనలు అన్ని కట్టడి చేసిన తర్వాతనే మంత్రి అడుగుపెట్టడం జరిగిందన్నారు.గతంలో ప్రాతినిధ్యం వహించిన శాసన సభ్యునిగా కొన్ని ప్రశ్నలను మంత్రికి సందించడం జరిగింది. శాసనసభలో ఏమి మాట ఇచ్చావు, ఎన్నికల సమయంలో ఏమి వాగ్దానం చేసావు వాటికి సమాధానం చెప్పి అడుగుపెట్టాలని ,ఏ ముఖం పెట్టుకొని వస్తావు అని నిలదీయటం జరిగిందని చెప్పారు.ప్రజలు స్వచ్ఛంధంగా బంద్ పాటించి నిరసన ర్యాలీలు నిర్వహించారు.ముందస్తు అరెస్టులు చేసారు, గృహనిర్భంధాలు చేశారు అయినా పోలీసుల కళ్లుకప్పి బీజేపీ నాయకులు ,కార్యకర్తలు,ప్రజలు స్వచ్ఛంధంగా రహదారిమీదకు వచ్చి నిరసన ర్యాలీ తీస్తే అరెస్టు జరిగిన తరువాత అంతా సద్దుమణిగింది అంతా బాగానే ఉంది అని తెలుసుకుని అప్పుడు మంత్రి ఉప్పల్ లో అడుగు పెట్టాడన్నారు..అది రాజకీయ సభన అధికార సభ నా అని ప్రభాకర్ ప్రశ్నించారు.సభలో ఆయన మాట్లాడుతూ అనేక రకాల ప్రేలాపలను చేసాడు.అది జాతీయ రహదారి మీరు చేస్తారా వేము చేస్తామా అని అడిగారంట అప్పటి శాసనసభ్యునిగా ముఖ్యమంత్రి కి లేఖ ఇచ్చి కేంద్ర మంత్రి అయినా నితిన్ గడ్కరి గారి ఆమోదం తీసుకుని నిధులు మంజూరు చేయించి స్వయంగా గడ్కరి గారిని రప్పించి రామంతాపూర్ లో శంకుస్థాపన చేయించి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.పనులు ప్రారంభం అయినా తరువాత 6 నెలల లోపు భూ సేకరణ పూర్తి చేయాలి ,లైట్లు మార్చాలి,పైపు లైనులు మార్చాలి ,కరెంటు స్థంభాలు తీయాలి అనే ఒప్పందం జిహెచ్ఎంసి రాసిచ్చింది. చేస్తాం,చేసి చూపిస్తాం అని 6 నెలలు కాస్తా 6 ఏండ్లు దాటిన ఇంకా కరెంటు స్థంబాలు అక్కడే ,పైపు లైనులు అక్కడే ఉన్నాయి అవి అంతే ఉంటే పిల్లర్లు ఎలావేస్తారు,వీటన్నిటినీ తొలగించాల్సిన భాద్యత జిహెచ్ఎంసి దే నన్నారు. వీటన్నిటిని పక్కనపెట్టి కేంద్రం మీద నిందలు వేయటం ,తప్పు వడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.

**మిషన్ కాకతీయ**

దశాబ్ధి ఉత్సవాల్లో మిషన్ కాకతీయని విజయవంతంగా చేసామని చెరువుల పండగలు చేశారు. శాసనసభ్యునిగా ఉన్నపుడు శాసనసభలో నిలదీస్తే అప్పటి పురపాలక మంత్రులుగా ఉన్న తండ్రి కొడుకులు అక్కడ మాటిచ్చారు, రాయకీయవేదికగా కూడా మాటిచ్చారు కాని నేటి ఉప్పల్ నల్ల చెరువు,రామాంతాపూర్, హెచ్ఎంటి నగర్,ఎర్రకుంట చెరువుల స్థితి ,పరిస్థితి,దుస్థితి జంట నగరాలలోని ప్రతి చెరువుల పరిస్థితి ఇదేవిధంగా ఎటువంటి సుందరీకరణకు,అభివృద్ధికి నోచుకొలేదన్నారు..మీ మిషన్ కాకతీయ ఏమైంది, ఎవరిని మభ్యపెట్టటానికి,మోసంచేయటానికి ఈ దశాబ్ది ఉత్సవాలు అని ప్రశ్నించారు. అత్యంత అవినీతి మంత్రి ,అవినీతి శాఖ ఏదయినా ఉంది అంటే అది నీ పురపాలక శాఖానే అది నీ పనితీరుకి నిదర్శన మన్నారు.

**ఇకపోతే దత్తత డ్రామాలు.**

జిహెచ్ఎంసి ఎన్నికల సమయం లో ప్రతి డివిజన్ కి ప్రతి గల్లీకి వెళ్లి ఎక్కడికి వెళ్తే అక్కడ దత్తత అనే డ్రామ కూతురు ఒక దగ్గర,కొడుకు ఒక దగ్గర,మేనల్లుడు ఒకదగ్గర అయ్య ఒక దగ్గర దత్తత డ్రామాలు ప్రదర్శించి వస్తారు.ఇప్పటికి సంవత్సరాలు గడుస్తున్న రామాంతపూర్ ని దత్తత తీసుకుంటున్న అన్నకేటిఆర్ ఇప్పటివరకు కనీసం ఇంటి నంబర్లుకు కూడా నోచుకొని దుస్థితి.మా నియోజకవర్గంలో కూతురు కవిత వచ్చింది ఇంకో దగ్గర దత్తత అన్నారు అక్కడి పరిస్థితి దుస్థితి దారుణాతి దారుణంగా తయారయ్యింది.వీళ్ళు కేవలం ఉవన్యాసాలకి ,విన్యాసాలకి,ట్విట్టర్ మాటలకి మాత్రమే మంత్రులు. ఆచరణలో మాత్రం శూన్యం, చేస్తున్న పని మాత్రం ఏంలేదన్నారు.జిహెచ్ఎంసి ఎన్నికల సమయంలో నీటికి పన్ను ఏంటి అని కొడుకు అంటే ,పన్నే లేదు అని తండ్రి అంటాడు,అసలు పేదవాళ్ళకి పన్నే ఉండదు అని కూతురు అంటది,అంతా మాఫీ అని అల్లుడు అంటాడు 10,000 ఇష్యూ.కాని ఇప్పుడు నీటి పన్ను 800 నుండి 1500 వరకు వస్తుంది ఇచ్చిన మాట తప్పటం అనే పదానికి బ్రాండ్ అంబాసిడర్లు ఈ కల్వకుంట్ల కుటుంబ సభ్యులని నిప్పులు చెరిగారు.అదేవిదంగా పరిశ్రమల శాఖ మంత్రిగా ఎంతో అభివృద్ధి చేస్తాదని అనుకుంటే అక్కడ కూడా నిరాశనే మిగిలింది.ఒక్కొక్క పరిశ్రమని మూసేస్తూ కొనుక్కుంటూ ఉన్న ఏకైక మంత్రి ఈ ఖిలీ.మోడరన్ బ్రెడ్,అ శోక్ లేలాండ్ ,పెంగ్విన్ టెక్సటైల్స్ ఎవరు కొన్నారు అని నిలదీశారు. ఇప్పటికే ప్రజలు మీ మాయమాటలు నమ్మే స్థితిలో లేరు అని తెలిపారు.ఈ విదంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టారు.ఈ సమావేశంలో హబ్సిగూడ కార్పొరేటర్ చేతన గారు, రామాంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి గారు, ఉప్పల్ సీనియర్ నాయకులు మహంకాళి లక్ష్మణ్,గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ ,శిల్ప రెడ్డి,అంబటి వెంకటాచలం,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, రాంప్రదీప్,సింగారం కార్తీక్,ఒ.పద్మారెడ్డి, మహేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్ ముదిరాజ్ మరియు ఇతర నాయకులు.

# నేడు బి వి ఐ ర్ టీ ఇంజనీరింగ్ కళాశాల లో జిల్లా స్థాయి యువ ఉత్సవ్

మెదక్, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి):ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రుత్వ శాఖ నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో నర్సాపూర్ స్థానిక ఎలతీబి ఇంజనీరింగ్ కళాశాలలో యువ ఉత్సవ్ 2023 కార్యక్రమాన్ని యువత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ సంబంధించిన భారతదేశం 2047 అనే థీమ్ తో సృజనాత్మక రచన, కవిత్వం చిత్రలేఖనం, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాసము, సాంస్కృతిక మరియు జానపద కళలు అంటే అంశాలపై యువ ఉత్సవ్ కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే ఈ యువ ఉత్సవ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి మరియు ధ్రువపత్రాలు అందజేయడవే కాకుండా ప్రతిభావంతులకు జాతీయ సాయి వరకు యువ ఉత్సవంలో వెళ్లే అవకాశం ఉందని అన్నారు. పోటీలో యువకులు 15 నుంచి సంవత్సరాల వయసుగల యువకులు ఔత్సాహికులు వారి వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకొని పోటీల్లో పాల్గొనాలని తెలిపారు.

# ఎస్సీ కమిటీహాల్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమణను వెంటనే తొలగించండి



ఖమ్మం, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని 42వ డివిజన్లో బికె బజార్ లో మంచినీళ్ళ బావి సుమారు100సంవత్సరాల నుండి ఉండేది. దాని చుట్టుపక్కల ఎస్సీ కమ్యూనిటీ కుటుంబాలు మొత్తం ఆ బావిలోని నీరు వాడుకొని నివసించేవారు. గత ఆరు సంవత్సరాల క్రితం బావిని పుడ్చేవేసి అట్టి స్థలంలో కమిటీ హాల్ కొరకు మునిసిపాలిటీలో 10లక్షలు ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నుండి మంజూరు చేసి టెండర్ ని పిలవడం జరిగింది. అనివార్య కారణాల వలన కాంట్రాక్టర్ కమిటీ హాల్ను నిర్మించలేకపోయారు. అట్టి స్థలంలో స్థానిక కార్పొరేటర్ అయిన వాకలపాటి విజయనిర్మల తన లెటర్ ప్యాడ్ మీద రాసి మేయర్ అనుమతి కొరకు పంపారు. దానిని మేయర్ పరిశీలించి సానుకూలంగా స్పందించారు. ఈలోగా దాని పక్కన స్థలాన్ని శ్రీ హావిశ హాస్పిటల్ యజమాని పార నాగేశ్వరరావు కొంత భాగాన్ని ఆక్రమించి, ప్రహరీగోడ కట్టి గేటు నిర్మించినారు. అట్టి నిర్మాణాన్ని తొలగించి యధావిధిగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ను నిర్మించాల్సిందిగా మేయర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రయ్య, బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ పెరుగు వెంకట రమణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, జిల్లా నాయకులు చింతపల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ బీసీ అధ్యక్షులు కనక బండి రవీందర్, స్థానిక మాల మహానాడు నాయకులు ఫిరంగి రాములు, సవ్వడి వాసు, దర్గయ్య, శ్రీధర్, వెంకటేశ్వర్లు, కొర్లపాటి శ్రీను, కార్పొరేటర్ విజయ నిర్మల, శేషగిరి తదితరులు ఉన్నారు.

# మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆరెస్ నేత మనోహర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఐటీ అండ్ మున్సిపల్ శాఖ మంత్రి కె తారక రామారావును మంగళవారం వేములవాడ నియోజకవర్గ బీఆరెస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై ఏనుగు మనోహర్ రెడ్డి మంత్రి కేటీఆర్ కు వివరించారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం మంత్రి కేటీఆర్తనను కలిసుకున్నఏనుగు మనోహర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థినీలకు స్వీయ రక్షణ విధానాలు ఎంతో అవసరం

## – "ఆపరేషన్ జ్వాల" తో సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ శిక్షణ శిబిరాలు

**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): మహిళలు, విద్యార్థినీలు స్వీయ రక్షణ విధానాలు నేర్చుకున్నట్లయితే ఆపద సమయాలలో తమను తాము రక్షించుకోవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన "ఆపరేషన్ జ్వాల" శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రతను పెంపొందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లాలోని మహిళ విద్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇక పై జిల్లాలోని 113 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మూడు నెలల పాటు సెల్ఫ్ డిఫెన్స్ పై అనుభవం కలిగిన శిక్షకులచే శిక్షణ ఇస్తున్నామని అన్నారు. మొదటగా సిరిసిల్ల వేములవాడలో 05 ప్రభుత్వ ఉన్నత పాటశాలల్లో 10 రోజుల పాటు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుత రోజులలో



మహిళలకు స్వీయ రక్షణ చాలా అవసరమని, అందుకే సెల్ఫ్ డిఫెన్స్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. విద్యార్థినీలు ఆపద సమయాలలో ధైర్యంగా సమస్యను ఎదుర్కొనే విధంగా ఇలాంటి సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. కేవలం ఆకతాయిల బారి నుండే కాకుండా చైన్ స్నాచింగ్, మహిళలపై లైంగిక దాడులు జరిగే క్రమంలో వారిని సమర్థవంతంగా తిప్పికొట్టడం లాంటి టెక్నిక్స్ నేర్పించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్క మహిళ స్వీయ రక్షణ విధానాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.

తెలంగాణ పోలీసులు మహిళలు, విద్యార్థినీల భద్రత, వారి రక్షణ కోసం నిరంతరం పని చేస్తున్నాయని, షీ టీమ్ పోలీసులు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, బస్ స్టాండ్స్, తదితర ప్రాంతాలలో సివిల్ దుస్తులతో సంచరిస్తూ ఆకతాయిల బారి నుండి రక్షణ కల్పించే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. మహిళలూ విద్యార్థినులు ఏలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా ముందుకు వచ్చి జిల్లా షీ టీమ్ కి గాని డయల్ 100 కి సమాచారం అందించి, సమస్యను పరిష్కరించుకోవలని అన్నారు. జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, కానీ ఎక్కడో ఒక చోట వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. దీనిని నిర్మూలించే బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. మహిళలు తమను తాము రక్షించుకునేందుకు ఈ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ఎంతగానో ఉపయోగపడతాయని, పోలీస్ శాఖ కల్పించిన ఈ వకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ పై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, ప్రధానోపాధ్యాయులు బాగ్యారేఖ, జీసీడీవో

పద్మజ, ఎస్ఐ శ్రీకాంత్, రమేష్, రాజు, కారెట్ మాస్టర్ మన్నాన్, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మరోసారి కేసీఆర్ గెలిస్తే మన బతుకులు ఆగమే

**–పార్టీలు మారడం దుస్తులు మార్చుకున్నంత సులువు కాదు**

**–సర్వే సంస్థలకు అందని రీతిలో తెలంగాణ ప్రజల తీర్పు ఉండబోతోంద**

**–భాజపా అధిష్ఠానం పిలిస్తేనే దిల్లీకి వెళ్లాను**

**–భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

హైదరాబాద్ జూన్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సర్వే సంస్థలకు అందని రీతిలో తెలంగాణ ప్రజల తీర్పు ఉండబోతోందని భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శామీర్పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "భాజపా నేతలతో ఫొటో దిగితే బీసీ బంధు, దళితబంధు, ప్రభుత్వ పథకాలు అందవని భారాస నేతలు బెదిరిస్తున్నారు. సంక్షేమ పథకాలు రావనే భయంతో బయటకు చెప్పకపోవచ్చు గానీ.. మరోసారి కేసీఆర్ గెలిస్తే మన బతుకులు ఆగమేనని ప్రజలు భావిస్తున్నారు.

ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి. స్వేచ్ఛ ఉంటే తన తప్పులు బయటపడతాయనే ఉద్దేశంతోనే సచివాలయంలోకి ప్రజాప్రతినిధులు రాకుండా అడ్డుకుంటున్నారు. ఇంకా ఎన్నికలకు 6 నెలల సమయం ఉంది. తెలంగాణలో ప్రత్యేక వ్యూహంతో భాజపా ముందుకెళ్తోంది. తప్పకుండా తెలంగాణలో భాజపా విజయం సాధిస్తుంది.జాగ్రత్తగా ఉండాలని కొన్ని నెలలుగా నన్ను బెదిరిస్తున్నారు. నయీమ్కే భయపడలేదు,

ఈ బెదిరింపులకు భయపడతానా? పార్టీలు మారడం దుస్తులు మార్చుకున్నంత సులువు కాదు. భారాస నుంచి నేను బయటకు రాలేదు, గెంటేస్తే వచ్చాను. నాకు నేనుగా పార్టీ మారలేదు. నన్ను బయటకు పంపించినప్పుడు కేసీఆర్ కుటుంబీకులు బాధపడి ఉంటారు. జాతీయ రాజకీయాలు నాకు కొత్త . నాకు నేనుగా దిల్లీకి వెళ్లలేదు, అపాయింట్మెంట్ కోరలేదు. భాజపా అధిష్ఠానం పిలిస్తేనే దిల్లీకి వెళ్లాను. భారాసను కొట్టేది భాజపానే" అని ఈటల రాజేందర్ అన్నారు.

# వ్యాపార సంఘం ఆధ్వర్యంలో పొచ్చమ్మకు బోనాల వెల్లువ



రాజన్న సిరిసిల్ల, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర వ్యాపార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున పోచమ్మతల్లి బోనాలు నిర్వహించారు. ముందుగా రాజన్న ఆలయంలో స్వామివారికి కోడెమొక్కు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంబద్ది పోచమ్మతల్లికి ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పొచ్చమ్మకు బోనాలు నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. తమ తమ వ్యాపారాలు చల్లగా ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరామకృష్ణ, యెల్ల పోశెట్టి, పిన్నింటి హన్మాండ్లు, కాసారపు లక్ష్మణ్, నాగుల చంద్రశేఖర్, ఆడెపు శ్రీనివాస్, చాద రాజేష్, వంగల శ్రీధర్, కోడూరి రాజమౌళి, మామిళ్ల సత్తయ్య, దొంతుల నవీన్, దయాల శ్రీనివాస్, హెగ్గెస్, సత్యం రావు, బెంద్రం తిరుపతిరెడ్డి, కూర దేవయ్య, చేని ఎల్లపతి, ఐతం శంకర్, మంత్రి రమేష్, బొడ్ల రమేష్, వాయిస్ గణేష్, రంగు మల్లయ్య, కత్తురోజు జ్ఞానేశ్వర్, దూస మల్లేశం, వ్యాపారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



రాజన్న సిరిసిల్ల, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం అర్బన్, రూరల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం

ఆర్బీఐ ఫైనాన్షియల్ లిట్రసి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో మొదటి బహుమతి కింద రూ.5000, రెండో బహుమతిగా రూ.4000, మూడో బహుమతిగా రూ.3000 రూపాయలను యూనియన్ బాంక్ అధికారులు ప్రకాష్, లావణ్య, మండల నోడల్ ఆఫీసర్ మధుకర్, ఎగ్జామినర్ అంజయ్యలు అందజేశారు. ఈ క్విజ్ పోటీలలో వేములవాడ కేజీబీవి విద్యార్థిని బి అక్షిత, జి హంసినిలకు మొదటి బహుమతి రాగా, గురుకుల ఎస్సీ పాఠశాల విద్యార్థిని ఎం హారికకు రెండవ బహుమతి, మారుపాక జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు భావన, పవిత్రలకు మూడవ బహుమతి లభించాయి. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఆకుల శ్రీనివాస్, నగేష్, ఎల్లేష్ రాజు, సంతోషి , చైతన్య, ఐఈఆర్పీ జయ,

ఆఫీస్ సిబ్బంది నవీన్, ధనుంజయ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూత్ అండ్ స్పోర్ట్స్ జిలా అధికారిగా అజ్మీరా రాందాస్ బాధ్యతలు



రాజన్న సిరిసిల్ల, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ జిలా అధికారిగా అజ్మీరా రాందాస్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీవైఎస్వోగాబాధ్యతలు స్వీకరించిన పీడీ అజ్మీరా రాందాస్ ను రాష్ట్ర వ్యాయమ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు జోగినిపల్లి రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# గాయత్రి మాత మందిర నిర్మాణానికి ఎన్నారై తోట రామ్ కుమార్ లక్ష విరాళం



రాజన్న సిరిసిల్ల, జూన్ 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని గాయత్రి మాత మందిర నిర్మాణానికి ప్రముఖ ఎన్నారై డాక్టర్ తోట రాంకుమార్ లక్ష రూపాయల విరాళం అందజేశారు. గాయత్రి మాత ఆలయం చైర్మన్ గా కొనసాగుతున్న రాం కుమార్ గతంలోనూ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేశారు. మందిర నిర్మాణానికి మరికొన్ని నిధులు అవసరం ఉన్నాయని ఆలయ ప్రతినిధులు కోరడంతో, తోట రాం కుమార్ మరో లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.

అడగగానే అదనంగా లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన తోట రాంకుమార్ కు ఆలయ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు ముప్పిడి అహల్య, నునుగొండ అమృత, బూరుగు అరుణ, బింగి రాజేశ్వర, ననుగుల లింబాద్రి, వికృర్తి శంకరయ్య, ననుగుల భాస్కర్, కముటాల వేణు, గోపు బాలరాజు, ఉప్పుల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రాజధాని ఏది విశాఖ ఉక్కుకు దిక్కెవరు– ఢిల్లీ ఏపీ భవన్ ఎదుట మోకాళ్లపై నిరసన

అమరావతి, జూన్ 27: ఆంధ్రప్రదేశ్కు రాజధాని ఏది పోలవరం ఎప్పుడు పూర్తవుతుంది విశాఖ ఉక్కుకు దిక్కెవరు అని ఆంధ్రప్రదేశ్ జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు ప్రశ్నించారు. మంగళవారం ఆయన వివిధ ప్రశ్నలతో కూడిన పోస్టర్ పట్టుకుని ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ వద్ద మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. తన మూడు ప్రశ్నలకు జవాబు చెప్పి లక్ రూపాయలు గెలుచుకోండి అంటూ ప్రకటించారు. రాష్ట్ర రాజధాని ఏదో తెలియక, పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో అర్థం కాక, ప్రైవేటీకరణ నుంచి విశాఖ ఉక్కును కాపాడే దిక్కు లేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ఆంధ్రప్రదేశ్ అస్తిత్వాన్ని కోల్పోయిందని వాసు విమర్శించారు.మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వనాశనం చేసినందుకు, రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని వైసీపీకి వరంగా మార్చుకున్నందుకు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో అటు కార్మికులు ఇటు కేంద్ర ప్రభుత్వానికి శత్రువు కాకుండా తూతూమంత్రంగా స్పందించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com